

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 18 ఫిబ్రవరి 2026

పేజీలు 10







సమగ్ర శిక్ష అభియాన్ నిధుల నిర్వినియోగం.. ప్రభుత్వ ప్రాపర్టీ అంటే అంత అలుసా స్కూలు డెస్కులను విరిచేసిన విద్యార్థులు.. చోద్యం చూస్తున్న ఉపాధ్యాయులు, తమకు సంబంధం లేదన్న ఎంఈఓ

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో

# వెట్టి చాకిరీ..

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని బాయ్స్ హై స్కూల్ నందు ఉపాధ్యాయుల సమక్షంలోనే విద్యార్థులు సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా వచ్చినటువంటి డెస్కులను నిర్లక్ష్యంగా వ్యవహరించి వాటిని ధ్వంసం చేయడం జరిగినది. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థుల వద్ద ఒక గదిలో నుండి ఇంకో గదిలోనికి డెస్కలను మార్చే క్రమంలో అవి విరగడం జరిగినది,పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో విద్యార్థుల వద్ద ఉపాధ్యాయులు ఇటువంటి వెట్టిచాకిరి చేయించడం సబబు కాదని, మండలంలో ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణతా శాతం గత సంవత్సరం అర్థానికన్నా తగ్గి ఉన్న విషయం తెలిసినదే కదా,అని పలువురు తెలియజేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చదువుల పై ఉపాధ్యాయులు ఎక్కువ శ్రమించవలసి ఉన్నది, ఎందుకంటే తొమ్మిదవ తరగతి వరకు పబ్లిక్ పరీక్షలు ఉండవు,ఒక్కసారిగా పబ్లిక్ లో పాస్ అవ్వాలి అనే నెపంతో విద్యార్థులు ఉంటారు,ఉపాధ్యాయులు ఒక్కసారిగా వారందరినీ పాస్ అయ్యే విధంగా తర్ఫీదు ఇవ్వడంలో వ్యయప్రయాసలను ఎదుర్కొనవలసి ఉన్నది.ఇటువంటి తరుణంలో వారిపై ప్రత్యేక దృష్టి సారించి ఉత్తీర్ణతా శాతం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తలిదండ్రులు తెలియజేస్తున్నారు.

## శ్రీసిటీలో మరో దిగ్గజ

# ఏసీ కంపెనీ..

### క్యారియర్ కొత్త తయారీ యూనిట్‌కు లీజ్ ఒప్పందం



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** గ్లోబల్ హీటింగ్, వెంటిలేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ రంగంలో అగ్రగామిగా ఉన్న క్యారియర్ ఎయిర్‌కండిషనింగ్ రిఫ్రిజరేషన్ లిమిటెడ్ సంస్థ శ్రీసిటీలో కొత్త తయారీ కేంద్రం స్థాపనకు లీజ్ డీడ్‌పై సంతకం చేసింది. ఈ మేరకు తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ సమక్షంలో క్యారియర్ మేనేజింగ్ డైరెక్టర్ సుందరేశన్ నారాయణన్, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి పరస్పరం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా డా. వెంకటేశ్వర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సులభతర వ్యాపారం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) మాత్రమే కాకుండా వేగవంతమైన అమలు (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) విధానానికి కట్టుబడి ఉందని తెలిపారు. శ్రీసిటీ ప్రధాన కేంద్రంగా ఎదుగుతోందని, క్యారియర్ పెట్టుబడి దీనికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. స్థిరమైన, శక్తి-సమర్థ వాణిజ్య శీతలీకరణ పరిష్కారాలకు

మిగతా 2లో..



4 లో

## భారత్ విస్తార్ మొబైల్ యాప్

# ఆవిష్కరణ

### పాడి పరిశ్రమ రైతుల సమస్యలకు యాప్‌తో పరిష్కారం : విసి జేవి రమణ

శ్రీవేంకటేశ్వర పశువైద్యశాలలో మంగళవారం రైతుల కోసం ఏఐ ఆధారిత మొబైల్ యాప్ భారత్ విస్తార్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి వెబ్‌కాస్ట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళా శాలలోని ఆడిటోరియంలో నిర్వహించారు. కేంద్ర వ్యవశాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ జైపూర్ వేదికగా మొబైల్ యాప్‌ను ఆవిష్కరించారు.





## శ్రీ కపిలేశ్వరాలయంలో వైభవంగా త్రిశూలస్నానం

సూర్యప్రభ వాహనంపై శ్రీ నటరాజ స్వామివారు

వివరాలు 8లో




## కుప్పంలో రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్ల స్టాపేజ్‌కు

# గ్రీన్ సిగ్నల్

### రైల్వే శాఖ నిర్ణయంతో ప్రయాణికులకు భారీ ఊరట

2 లో..

కుప్పం రైల్వే స్టేషన్‌లో రెండు దూరప్రాంత ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలకు రైల్వే శాఖ ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అధికారికంగా లేఖ రాసి నిర్ణయాన్ని తెలియజేశారు.

## నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ



**బైరెడ్డిపల్లి,మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రతి పాఠశాలలోనూ ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు విద్యార్థులకు ఆల్బెండ జోల్ మాత్రలను బైరెడ్డిపల్లి పి హెచ్ సి డాక్టర్ శాలిని పంపిణీ చేయడం జరిగింది డాక్టర్ శాలిని మాట్లాడుతూ పిల్లలకు కడుపులో నులిపురుగు లు ఉండకుండా చేయడానికి ఈ మాత్రలు ఎంతో దోహదపడతాయని,ఈ నులిపురుగులు వలన రక్తహీనత ఏర్పడి వివిధ రుగ్మతలకు దారితీస్తాయని,రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ వారు విజయవంతంగా చేయడం జరుగుతున్నదని తెలియజేశారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి..ఎంపీడీవో



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** విద్యార్థుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీవో పులి రాం సింగ్ అన్నారు మంగళ వారం పివిపురం ఎంపీపీ పాఠ శాలను ఆయన తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించడం జరుగుతుందన్నారు తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలు పంపిణీ

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలను వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంను పురస్కరించుకొని విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేశారు. మండలంలోని 4999 మంది విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేసినట్లు పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కృష్ణ చైతన్య తెలిపారు. కార్యక్రమంలో నగరి సహాయ సాంఘిక సంక్షేమ అధికారి శ్రీనివాసులు, వైద్యాధికారి కృష్ణ చైతన్య, ప్రధానోపాధ్యాయులు శివ శంకరయ్య, సచివాలయం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీసిటీలో మరో దిగ్గజ ఏసీ కంపెనీ..

మొదటిపేజీ తరువాయి




పెరుగుతున్న డిమాండ్‌ను శ్రీసిటీ ఫ్యాక్టరీ తీర్చడమే కాకుండా, స్థానిక ప్రతిభకు అర్థవంతమైన అవకాశాలను కల్పిస్తుంది. ఈ ప్లాంట్ పచ్చదనం ఆధారిత తయారీ విధానాలను అనుసరించి, గణనీయమైన ఉపాధి అవకాశాలను సృష్టించి, క్యారియర్ సంస్థకు విస్తృత స్థాయిలో తయారీ సామర్థ్యాన్ని అందించి, మార్కెట్ వృద్ధికి తోడ్పడుతుందని సుందరేశన్ నారాయణన్ అన్నారు. డా. రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ, క్యారియర్ పెట్టుబడి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దార్శనిక నాయకత్వంలో రాష్ట్ర పారిశ్రామిక వాతావరణంపై విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. ఈ పరిశ్రమ స్థాపనతో ఉపాధి అవకాశాలు పెరిగి, ఆధునిక తయారీ మరియు సుస్థిర ఆవిష్కరణల కేంద్రంగా శ్రీసిటీ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు .ఈ ఒప్పందానికి ముందు ఇటీవల క్యారియర్ ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ లను సంప్రదించి ఉన్నతస్థాయి చర్చలు జరిపారు. చర్చల అనంతరం ఏసీ పరిశ్రమలకు మంచి అనుకూల వాతావరణం కలిగిన శ్రీసిటీలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు సంస్థ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో భారతదేశంలో క్యారియర్ సంస్థ ఉనికి మరింత బలపడనుంది. ఇప్పటికే హర్యానాలో ఉన్న తమ తయారీ కేంద్రానికి తోడుగా ఈ కొత్త యూనిట్ పనిచేస్తూ, సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా దీర్ఘకాలిక సుస్థిర వృద్ధితో పాటు మార్కెట్‌లో నాయకత్వ స్థానాన్ని మరింత విస్తరించనున్నట్లు క్యారియర్ సంస్థ పేర్కొంది.

## కుప్పంలో రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్ల స్టాపేజ్‌కు గ్రీన్ సిగ్నల్

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం రైల్వే స్టేషన్‌లో రెండు దూరప్రాంత ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలకు రైల్వే శాఖ ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అధికారికంగా లేఖ రాసి నిర్ణయాన్ని తెలియజేశారు. రైల్వే శాఖ తెలిపిన వివరాల ప్రకారం, వాస్కోడగామా వేలంకణి మధ్య నడిచే ఎక్స్‌ప్రెస్ రైలుకు కుప్పం రైల్వే స్టేషన్‌లో స్టాపేజ్ ఇవ్వడానికి అనుమతి లభించింది. అలాగే దాదర్ సెంట్రల్ పాండిచ్చేరి ఎక్స్‌ప్రెస్ రైలును కూడా ఇకపై కుప్పం స్టేషన్‌లో నిలిపేలా నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ నెల 10వ తేదీన న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను వ్యక్తిగతంగా కలిసి కుప్పం రైల్వే స్టేషన్‌లో దూరప్రాంత ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాపేజ్ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కుప్పం మీదుగా అనేక ఎక్స్‌ప్రెస్ రైళ్లు వెళ్లినా నిలుపుదల లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీఎం అప్పటికే రైల్వే శాఖ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ప్రజలు, ప్రయాణికులు, వ్యాపార వర్గాల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించిన అనంతరం రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ రెండు రైళ్ల స్టాపేజ్ అమల్లోకి వస్తే కుప్పం ప్రాంత ప్రజలకు ముంబై, గోవా, తమిళనాడు ప్రాంతాలకు నేరుగా ప్రయాణ సౌకర్యం మరింత సులభం కానుంది. కుప్పం ప్రజల దీర్ఘకాల డిమాండ్ నెరవేరినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం ప్రాంత అభివృద్ధికి తోడ్పడటంతో పాటు ప్రయాణికుల రాకపోకలు పెరిగే అవకాశం ఉందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

## మండల రెవెన్యూ శాఖ సిబ్బంది నిరసన



**బైరెడ్డిపల్లి, మేజర్ న్యూస్:** మండల రెవెన్యూ శాఖ సిబ్బంది తమ కార్యాలయం ఎదుట ఉద్యోగ జేఏసీ తరపున ప్రభుత్వం పై నిరసన తెలియజేశారు.తమకు రావాల్సిన డి ఏ లను వెంటనే ఇవ్వాలని, సర్వేయర్లకు వీఆర్వోలకు ప్రమోషన్లను ఇవ్వాలని, ఇచ్చిఉన్నటువంటి హామీలను వెంటనే తీర్చాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. మండల రెవెన్యూ కార్యాలయము ఎదుట ఆర్ఐ,వీఆర్వోలు,సర్వేయర్లు, వీఆర్ఏలు తదితర ఉద్యోగులు ప్రభుత్వం చేరావలసిన రాయితీలను వెంటనే మంజూరు చేయాలంటూ నినాదాలు చేశారు.తదుపరి ఎమ్మార్వో గారికి విన్నపన పత్రం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ దామోదరచారి వీఆర్వోలు రాజేష్ ప్రసాద్ గురివిరెడ్డి భరణి వెంకటేష్ సర్వేయర్లు వీఆర్ఏ లు పాల్గొన్నారు.

## అధికార నందిపై అధిదేవుని చిద్విలాసం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భక్తవల్లబుడు, దక్షిణ కైలాస వాసి శ్రీకాళహస్తీశ్వరుడు అధికార నందిని అధిరోహించి ప్రాణ మిల్లిని భక్త జనులకు అభయ మిస్తూ చిద్విలాసం చిందిస్తూ పుర విహారం చేశారు. జగజ్జనని శ్రీ జ్ఞానప్రసూనాంబ అమ్మవారు కోరిన కోర్కెలను తీర్చే కామాదేనువును వాహనంగా చేసుకుని సర్వేశ్వరునితో కలసి భక్తులను కటాక్షించారు. శ్రీకాళహస్తీశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవంను పురస్కరించుకొని మంగళవారం ఉదయం స్వామి అమ్మవార్ల ను అధికార నంది, కామదేనువు వాహనాలపై అధిష్టింప చేసి నాగరోత్సవంను వేడుకగా నిర్వహించారు. ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజాభిషేకలను నిర్వహించారు. ఉత్సవ మూర్తులకు అలంకార మండపంలో అలంకరణలు చేశారు.అర్చకులు వేదమంత్రాలతో సిద్ధం చేసిన నంది వాహనంపై అది దేవుని కామదేనువు వాహనంపై అమ్మవారిని అధిష్టింప చేసి కర్పూర హరతులు సమర్పించారు. మేళతాళాలతో మంగళ వాయిద్యాల నడుమ పంచమూర్తులతో నాలుగు మాడ వీధుల్లో విహారింప చేశారు. సర్వలంకార సోభితులై తేదీప్యమానమైన స్వర్ణ ఆభరణ అలంకరణలతో నాలుగు మాడా వీధుల్లోకి అరుదేంచిన అది దంపతులకు భక్త జనులు కర్పూర నీరాజనం పలికి ప్రణమిల్లారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టె సాయి, ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఈఓ బాపిరెడ్డి, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి రెండు రోజులపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

### ప్రజలకు ఏపీ ట్రాన్స్కో ఇఇ విజ్ఞప్తి

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** నూతనంగా నిర్మించబడుతున్న 132/33 కె.వి తూకివాకం విద్యుత్ ఉపకేంద్రం యొక్క ఎల్ఐఎల్ఓ పాయింట్ నుంచి 132 కెవి రేణిగుంట- చంద్రగిరి డిసి లైన్,అలాగే 132 కెవి రాచగున్నేరి-చంద్రగిరి లైన్ల వరకు ఉన్నటువంటి ఎఎఎసి పాంథర్ కండక్టర్ ను ఎసిఎస్ఎస్ పాంథర్ కండక్టర్ తో భర్తీ చేయడం లాంటి పనులు జరుగుతున్నాయని ఏపీ ట్రాన్స్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా 18,19 తేదీలలో (బుధ,గురు వారాలలో) రెండు రోజులపాటు తిరుపతి,పుత్తూరులో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగవచ్చు. కావున ప్రజలు విద్యుత్ సిబ్బందికి సహకరించాల్సిందిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## రైతులకు వరిలో సస్యరక్షణ.. ఏడి డా.. నాగార్జునసాగర్



**వాకాడు, మేజర్‌న్యూస్** వాకాడు మండలం నెల్లిపూడి గ్రామంలోని మంగళవారం నాయుడుపేట ఏడి డాక్టర్ నాగార్జున సాగర్ మాట్లాడుతూ ఆత్మ వారి సౌజన్యంతో వరిలో సస్యరక్షణ గురించి రైతులకు అవగాహన తోపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడి డాక్టర్ నాగార్జున సాగర్ మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో సుడి దోమ, తాండము తులసి పురుగు, ఆకు ముడత పురుగు, అగ్గి తెగుళ్లు, మెడ విరుపు యాజమాన్యం పద్ధతులను రైతులకు వివరించారు. పంట నమోదు కార్యక్రమం ద్వారా రైతులు నమోదును తప్పనిసరిగా చేసుకోవాలన్నారు, ఫార్మర్ రిజిస్ట్రేషన్ కింద పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకుని ఐడి కార్డు ను తప్పక పొందాలన్నారు, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యాన్ని అమ్ముకొని అధిక లాభం పొందాలని డాక్టర్ నాగార్జునసాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిని దీప, గ్రామ వ్యవసాయ సహాయకులు, టిడిపి నాయకులు ఏంబేటి పోలయ్య, రైతులు పాల్గొన్నారు.

## పని భారం తగ్గించాలంటూ నల్ల బ్యాడ్జీలతో నిరసన




**గూడూరు, మేజర్‌న్యూస్** గ్రామ రెవెన్యూ అధికారుల పని భారాన్ని తగ్గించాలంటూ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు రెండవ రోజు తాహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. మంగళవారం ఉదయం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన అనంతరం వీఆర్వోల సంఘ నాయకుడు గిద్దలూరు రమణయ్య మాట్లాడుతూ వీఆర్వోలపై పని ఒత్తిడితో ప్రమాదాలకు గురి కావడం కొంత మంది ఆత్మహత్యలకు పాల్పడడంతో ఆందోళన నెలకొంది. ఉన్నత అధికారుల వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. డి చేయడంతో చాలామంది వీఆర్వోలు తీవ్ర పని ఒత్తిడితో ఇబ్బందికి గురవుతున్నారన్నారు. రెవిన్యూ, జిఎస్‌డబ్ల్యూఎస్ అధికారులలో సమన్వయం లేకపోవడం వల్ల గ్రామ రెవెన్యూ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన రీ సర్వేలో, పాస్ పుస్తకాలలో జరిగిన తప్పులు సరి చేయకుండా మరల అవే పుస్తకాలు ఇవ్వడం వల్ల రైతులకు ఉపయోగం లేదని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని అందుకు స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తప్పులను సరి చేసిన తర్వాతే రైతులకు కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వాలని ఆదేశిస్తే ఆదేశాలను ధిక్కరిస్తున్నట్లు తెలిపారు. పని భారాన్ని తగ్గించకుంటే ఆందోళనలను రాష్ట్ర సంఘం ఆదేశం మేరకు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన నిరసన కార్యక్రమంలో ఆర్ఐ పూర్ణ, విఆర్వోలు బూతాటి శ్రీనివాసులు, రమాదేవి, కిరణ్మయి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణకు కృషిచేయాలి : జాకీర్





**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల, టైలర్ హై స్కూల్ లో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని నులిపురుగుల నివారణ మాత్రలు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి కుప్పం నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాకీర్ అహ్మద్ మాట్లాడుతూ.. నులి పురుగుల నివారణ మనందరి బాధ్యత అని అన్నారు. వీటివల్ల శరీర ఎదుగుదలతోపాటు మనిషిలోని రోగనిరోధక శక్తి కూడా తగ్గే ప్రమాదం ఉందన్నారు. నులిపురుగల నివారణకు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, చల్లార్చిన నీటిని తాగడం, పండ్లను, కూరగాయలను నీటితో కడిగిన తరువాతనే తినడం తరుచూ చేతులను శుభ్రం చేసుకోవడం వంటివి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హత్య కేసును చేధించిన పోలీసులు



**చిల్లకూరు, మేజర్‌న్యూస్** మండల పరిధిలోని నెలబల్లి రెట్టపల్లి గ్రామంలో జరిగిన హత్య కేసును పోలీసులు చేధించారు. మంగళవారం ఉదయం స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిఐ శేఖర్‌బాబు మాట్లాడుతూ వ్యసనాలకు బానిసైన శ్రీనివాసులు ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం గేదెలు తోలుకుని వెళ్లిన రమణారెడ్డిని శ్రీనివాసులు కర్రతో కట్టడంతో అక్కడకక్కడే మీతి చెందినట్లు తెలిపారు. సమాచారం అందిన వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు సంఘటనపై దర్యాప్తు నిర్వహించి సంఘటనకు కారణమైన అదే గ్రామానికి చెందిన శ్రీనివాసులుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితుడు అంగీకరించడంతో కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా నిందితుడికి రిమాండ్ విధించినట్లు సిఐ శేఖర్‌బాబు తెలిపారు. కేసును చాకచక్యంగా చేధించిన ఎస్ఐ సురేష్‌బాబు, సిబ్బందిని అభినందించారు.

## నులిపురుగుల మందులను అందజేసిన మాజీ సర్పంచి



**వాకాడు,మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడు మండలం దుగరాజపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా దుగరాజపట్నం మాజీ గ్రామ సర్పంచ్ దోసకాయల కృష్ణమూర్తి ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు అందజేశారు. అలాగే గత నెలలో సూళ్లూరుపేటలో జరిగిన పక్షుల పండుగ సందర్భంగా నిర్వహించిన కోకో పోటీల్లో ద్వితీయ స్థానం పొందిన సందర్భంగా షీల్డ్ ను కృష్ణమూర్తి విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా విజేతలను కృష్ణమూర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ క్లినిక్ ప్రతిమ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం



**యాదమరి, మేజర్ న్యూస్:** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారము కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్ నందు కాశిరాళ్ళ ఉపకేంద్రం నుంచి వైద్య సిబ్బంది,మరియు ఉపాద్యాయ బృం దం కలసి విద్యార్దులకు కడుపులో నులి పురుగులు ఏలా ఏర్పడుతాయి. వాటి వల్ల జరిగే నష్టాలు, తెలియజేసినారు. అనంతరం విద్యార్దులకు అల్ బెండోజల్ మాత్రలు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో యం.పి.హెచ్.ఇ.ఒ మునీంద్రా రాజు,ఎన్,పి.హెస్.ఎన్, శైలజ,యం. ఎల్.హెచ్.పి కె. నిర్మల,యం.పి.హెచ్.ఎ. మహేశ్వరి,ఆశవర్కలు శుభ,ప్రభావతి,ఇన్ చార్జి హెచ్ .యం.భాస్కర రెడ్డి,ఉపాద్యయులు కనకాచారి, మధుసూధన్, దామోదర్ రెడ్డి, చిట్టిబాబు, సుల్తాన్, ఆషా, రమాదేవి, కెఅరుణ సి.మహేష్, షణగ్మం, రాకేష్, రాజా మరియు విద్యార్దులు పాల్గోన్నారు.

# మదర్ ల్యాండ్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** నర్సింగ్ విద్యార్థుల జీవితాలతో ఆటాడుకుంటున్న ఆటోనగర్ లోని మదర్ ల్యాండ్ నర్సింగ్ కళాశాల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు మంగళవారం కళాశాల ఎదుట విద్యార్థి సంఘాల ఐక్యవేధిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం విద్యార్థి నాయకులు మాట్లాడుతూ మదర్ ల్యాండ్ నర్సింగ్ కాలేజీ లో చదువుతన్న విద్యార్థినులను రక్షణ లేకుండా పోతోందని, విద్యార్థులకు కూలీలుగా మార్చి పనులు చేయిస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా లక్షల్లో ఫీజలు వసూలు చేస్తూ విద్యార్థినులు తల్లిదండ్రులను అప్పుల పాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఫేక్ డాక్యుమెంట్స ను సమర్పించి అనుమతులు తీసుకుని కళాశాలను నడపడం దారుణమన్నారు. సొంత హాస్పిటల్ ఉందని అటు అధికారులను ఇటు ప్రజలను నమ్మించి మోసం చేస్తూ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజులు చెల్లించినా అధికారికంగా ఎటువంటి రసీదు ఇవ్వకుండా యాజమాన్యాలు ప్రవర్తిస్తున్నాయని మండిపడ్డారు. మదర్ ల్యాండ్ బాధితులు వందల సంఖ్యలో ఉన్నారని, ఒకొక్కరూ బయటకు వస్తున్నారని తెలిపారు. ఆ కళాశాలలో చదువుతున్న బీపీటీ విద్యార్థిని పరిస్థితిని గమనించి విద్యార్థి సంఘాల నాయకులు కళాశాల యాజమాన్యాన్ని నిలదీసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మంగళవారం ఆ విద్యార్థికి విద్యార్థి సంఘాలు అండగా నిలబడి ధృవపత్రాలను అందించి గతంలో చెల్లించిన ఫీజును తిరిగి ఇప్పించామని తెలిపారు. కళాశాలపై బుధవారం డీఎంహెచ్ఓను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. మదర్ ల్యాండ్ కళాశాల గుర్తింపును రద్దు చేసేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎన్ఎస్యూఐ నేత శివబాలాజీ, ఓబీసీ విద్యార్థి సంఘం నేత ఉత్తరాది విజయ్, భాస్కర్ యాదవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటోలు, ద్విచక్ర వాహనదారులపై తనిఖీలు



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు మంగళవారం రవాణా శాఖ అధికారులు ఆటోలపై ద్విచక్ర వాహనదారులపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు తిరుపతి నగరంలో మంగళం ప్రాంతంలో చర్లో పల్లి సర్కిల్లో తనిఖీలు నిర్వహించారు. 35 ఆటో రిక్షాలపై వాహన తనిఖీ రసీదులు నమోదు చేశారు. ముఖ్యంగా పరిమితికి మించి అధికంగా ప్రయాణిస్తున్న 15 ఆటో రిక్షాలపై కేసులు నమోదు చేశారు. వాహన సామర్థ్య ధ్రువీకరణ పత్రము ఇన్సూరెన్స్ లేకుండా ప్రయాణిస్తున్న 20 వాహనాలపై కేసులు నమోదు చేశారు. 12 ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ మొబైల్ డ్రైవింగ్ సంబంధిత కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీలలో మోటార్ వాహన తనిఖీ అధికారులు శ్రీనివాసరావు, అతికానాజ్, స్వర్ణ లత, మోహన్ కుమార్ ఆంజనేయ ప్రసాద్ రమణ నాయక్ పాల్గొన్నారు. అపరాధ రుసుముగా లక్షా 50 వేల రూపాయలు వాహన దారులపై విధించడం జరిగింది.

## 20న ఎస్వీయూలో జాబ్ మేళా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూ ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో ఈనెల 20వ తేదీన జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కార్యాలయ అధికారి టి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 500 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని, పేరొందిన ఎమ్ఎన్సీ కంపెనీల ప్రతినిధులు జాబ్ మేళాలో పాల్గొంటారని తెలియజేశారు. ఎస్ఎస్సీ, ఇంటర్, డిప్లొమో, డిగ్రీ, ఎంబీఏ, తెలుగు ఇంగ్లీష్ టైపింగ్తో పాటు పలు కంప్యూటర్ కోర్సులలో ప్రావీణం ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు ఎస్వీయూలోని ఎంప్లాయిమెంట్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# భాజపా జిల్లా కమిటీలో చిట్టమూరు నాయకులకు స్థానంపై హర్షం

### సుంకర రమణయ్య,ఎల్లసిరి వెంకటేశ్వర్లు గౌడ్,లాలాపేట ముని ప్రతాప్‌లు ఎంపిక







**చిట్టమూరు మేజర్ న్యూస్** భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా కమిటీలో చిట్టమూరు మండల నాయకులకు స్థానం కల్పించారు. భాజపా జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శిగా సుంకర రమణయ్య,జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులుగా ఎలసిరి వెంకటేశ్వర్లు గౌడ్,ఓబీసీ మోర్చా ఐటీ సెల్ కో కన్వీనర్ గా లాలాపేట ముని ప్రతాప్ లు ఎంపికైనట్లు ఆ పార్టీ మాజీ మండల అధ్యక్షులు,సీనియర్ నాయకులు దువ్వూరు శరత్ చంద్రా రెడ్డి తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శిగా సుంకర రమణయ్య,ఓబిసి మోర్చా మండల అధ్యక్షులుగా ముని ప్రతాప్,ఎల్లసిరి వెంకటేశ్వర్లు గౌడ్ లు మండల స్థాయిలో క్రియాశీలకంగా పనిచేసిన ముగ్గరికి జిల్లా కమిటీలో స్థానం లభించడంపై పలువురు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.తమపై నమ్మకంతో జిల్లా కమిటీలో స్థానం కల్పించిన భారతీయ జనతా పార్టీ జిల్లా,మండల నాయకులకు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపిన వారు భారతీయ జనతా పార్టీ ప్రతిష్టతకు అంకితభావంతో మరింత కష్టించి పని చేస్తామని మేజర్ న్యూస్ కు తెలిపారు. పార్టీ కోసం కష్టించి పనిచేసిన మండల నాయకులను గుర్తించి జిల్లా కమిటీలో స్థానం కల్పించిన భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ లకు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులు సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించాలి..



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రైతులు మామిడిలో సమగ్ర పోషక మరియు సస్యరక్షణ పద్ధతులను పాటించాలని కె.వి.కె శాస్త్రవేత్తలు శ్రీనివాసులు, సుధాకర్‌లు అన్నారు. మంగళవారం వెదురుకుప్పం మండల ప్రజా పరిషత్ ఆవరణములో ఉద్యానవన శాఖ మరియు రాష్ట్రీయ సేవా సమితి తిరుపతి సంయుక్తంగా నిర్వహించిన రైతు శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. సస్యరక్షణ పద్ధతులను రైతులు అవలంబించినట్లయితే చీడపీడలను సమర్థవంతంగా నివారించి అధిక నాణ్యమైన దిగుబడులను పొందవచ్చునని రైతులకు తెలియజేశారు. ప్రస్తుతం పూత దశలో ఉన్న మామిడి తోటలలో తేనె మంచు పురుగు, బూడిద తీగల నివారణకు 1.5 మి. లీ, హెక్సా కోవజోల్ 2 మిల్లి మరియు సుష్మ పోషక మిశ్రమాన్ని ఐదు గ్రాముల చొప్పున లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పిందె దశలో తేనె మంచు పురుగు, తామర పురుగు, నల్ల మచ్చ తెగులు, బూడిద తెగులు నివారణకు ఆసిపేట్ మరియు బుప్రో పెజిన్ 1.5 గ్రాములు మరియు తయోసెల్ఫేట్ మిథైల్ 1 గ్రామం మరియు సూక్ష్మ పోషక మిశ్రమం ఐదు గ్రాములు చొప్పున లీటరుకు కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు. అనంతరం ఉద్యానవన అధికారిని లక్ష్మీ ప్రసూన సబ్సిడీ పథకాలు గురించి వివరించారు. కృత్రిమ మేధ ఆధారిత సమాచార వితరణ వ్యవస్థ భారత్ విస్తార్ రాజస్థాన్ జైపూర్ వేదికగా వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్లాల్ శర్మ మంగళవారం ప్రారంభించిన కార్యక్రమాన్ని రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రత్యక్ష ప్రసారం చేసినట్లు ఆ కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ డాక్టర్ ఎస్ శ్రీనివాసులు తెలిపారు. అనంతరం వెదురుకుప్పం వ్యవసాయాధికారిని వనిత ఇ - పంట నమోదు, డ్రోన్ యంత్ర పరికరాల వినియోగించి యాప్ గురించి వివరించారు. కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీనివాసులు, సుధాకర్, రాము కుమార్, అనిల్ కుమార్, మోహన్ మురళి, వ్యవసాయ అధికారిని వనిత, ఉద్యాన మరియు వ్యవసాయ సహాయకులు, రాజ్ ప్రాజెక్టు సిబ్బంది సాయి చంద్రబాబు, నీరజ్ మరియు రైతులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో యుఎస్ క్రికెటర్లు

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని యుఎస్ క్రికెటర్లు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో మోనాంక్ పటేల్, సౌరభ్ నేత్రావల్కర్, మిలింద్ కుమార్ లు స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల యూఎస్ క్రికెటర్లు మీడియాతో మాట్లాడుతూ.... తిరుమల శ్రీవారి దర్శనం తమకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభూతిని అందించిందని తెలిపారు. తిరుమల క్షేత్రం, ఆలయ ప్రాంగణం అత్యంత పరిశుభ్రంగా, శ్రద్ధగా నిర్వహించబడుతున్న తీరు ప్రశంసనీయమని కొనియాడారు. భారత్‌లో జరుగుతున్న వరల్డ్ కప్‌లో ఆడే అవకాశం రావడం గర్వంగా ఉందని, తదుపరి మ్యాచ్‌ల ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు. ఈ పర్యటనకు సహకరించిన ఆలయ అధికారులు, వెంకయ్య చౌదరి, సతీష్ బాబు, ఐసీసీ, బీసీసీఐ, ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# భూ అమృత్ రైతులతో ముఖాముఖి

## – విద్యుత్ డిపార్ట్మెంట్ సిఎండి శివశంకర్, మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తిలో భూ అమృత్ రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఏఎస్ అధికారి ఏపీఎస్ సిడిఎల్ చైర్మన్ అండ్ డైరెక్టర్ శివశంకర్, రాష్ట్ర అటవీ శాఖ సలహాదారు అంకారావు, మాజీ శాసనసభ్యులు ఎస్సీ వి నాయుడు హాజరయ్యారు. గ్రామీణ శాస్త్రవేత్తలు చంద్రశేఖర్ నాయుడు, హరిబాబు నాయుడు బృందం ఆధ్వర్యంలో భూ పరిరక్షణ, ప్రకృతి వ్యవసాయం, ఔషధ మొక్కలపై అవగాహన సమావేశం జరిపారు. ఎస్సి వి నాయుడు మాట్లాడుతూ ప్రకృతిని కాపాడితే అది మనల్ని కాపాడుతుందని ప్రకృతి సంపద ఏ ఒక్కరి సొంతం కాదనేది పరమేశ్వరుడు తెలియజేశారని వివరించారు. ప్రకృతి వ్యవసాయంతో విషతుల్యం కానీ ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యం కాపాడుకోవాలని బావి తరాలకు ప్రకృతి సంపదలు అందించాలన్నారు. రాష్ట్ర అటవీశాఖ సలహాదారు అంకారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహోన్నత లక్ష్యంతో చేపట్టిన గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రకృతిలో వివిధ రకాల మొక్కలు ఆవశ్యకత, వాటిలో ఉన్న ఔషధ గుణాలను వివరించారు. ప్రతి ఇంటిలో లోపల తులసి వెలుపల వేపచెట్టు ఉండాలని, ఊరిలో రావి చెట్టు, ఊరి వెలుపల మరి చెట్టు ఉండాలన్నారు. పంచభూతాలను కలుషితం చేస్తే సమాజం నష్టపోతుందని, ప్రకృతిని కాపాడుకుంటూ మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకుంటూ సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. కలుపు మొక్క వయ్యారి బొమ్మ ఎలా నివారించాలో వివరించారు. గ్రామీణ పరిశోధకులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఐఏఎస్ అధికారి తిరుపతి ఏపీఎస్ డిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి అంటే ప్రకృతి సంపద భవిష్యత్తు తరాలకు అందించాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని సంపదంటే ఆరోగ్యమేని ఆ ఆరోగ్యం కాపాడుకోవాలంటే కలుషితం లేని ఆహారం కావాలంటే భూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వ్యవసాయాన్ని చేసేలా రైతులలో మార్పు కోసం ప్రయత్నించాలన్నారు. గ్రామీణ శాస్త్రవేత్తలు విస్తృత పరిశోధనలు చేయాలని అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొని ప్రకృతి వ్యవసాయంపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను గ్రామీణ శాస్త్రవేత్తలు బృందం, ఎస్సి వి దిలీప్, రైతు నాయకులు ఘనంగా సత్కరించారు.

# భారత్ విస్తార్ మొబైల్ యాప్ ఆవిష్కరణ

## – పాడి పరిశ్రమ రైతులు సమస్యలు యాప్ పరిష్కారం : విసి జేవి రమణ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీవేంకటేశ్వర పశువైద్యశాలలో మంగళవారం రైతుల కోసం ఏఐ ఆధారిత మొబైల్ యాప్ భారత్ విస్తార్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి వెబ్‌కాస్ట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాలలోని ఆడిటోరియంలో నిర్వహించారు. కేంద్ర వ్యవశాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ జైపూర్ వేదికగా మొబైల్ యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున రైతులు, మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి





ముఖ్య అతిథిగా హాజరైన వీసీ డాక్టర్ జేవి.రమణ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఎంతో గొప్ప ఆశయంతో వ్యవసాయ, పాడిపరిశ్రమ, మత్స్య పరిశ్రమకు సంబంధితంచిన సమాచారంతో పాటు కేంద్ర ప్రభుత్వం పథకాల సమాచారాన్ని ఒకే గొడుగు కిందకు తీసుకురావడాని భారత్ విస్తార్ అనే మొబైల్ యాప్‌ను తీసుకురాడం జరిగిందన్నారు. మొబైల్ యాప్ కోసం ప్రతి రైతు కూడా తన సెల్‌ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాలన్నారు. 24 గంటల పాటూ యాప్ ద్వారా సలహాలు, సూచనలు తీసుకుని మరింత అభివృద్ధిలోకి రావాలన్నారు. పాడిపరిశ్రమలో తలెత్తే సమస్యలను మీ ఇంటి దగ్గరే ఉంటూ ఈ యాప్ ద్వారా పరిష్కరించుకోవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ శోభామణి, డీన్ డాక్టర్ నాగేశ్వరరావు, అసోసియేట్ డీన్ డాక్టర్ గంగరాజులతో పాటు ఇతర అధ్యాపకులు, యూనివర్శిటీ అధికారులు పాల్గొన్నారు.



# ఎస్ఐ విజయ్‌కుమార్‌కు అభినందనలు

**తిరుపతి కరస్పాడెంట్ మేజర్‌నూస్య్ :** ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న శ్రీ సత్య సాయి డిస్టిక్ కోడికొండ చెక్ పోస్ట్ ఎస్సై విజయ్ కుమార్ ని అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఎస్సై విజయ్ కుమార్ వచ్చిన కొద్ది నెలల్లోనే కర్ణాటక లిక్కర్ , కొరియన్ లిక్కర్, డిఫెన్స్ మద్యం వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. గతంలో గూడూరు సెబ్ ఎస్సైగా పనిచేసినప్పుడు అనేక గంజాయి కేసులు డ్రగ్స్ కేసులు రాసి జైలుకు పంపారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిక్కచ్చిగా, నిజాయితీగా పనిచేశారు. ఇసుక మాఫియా విషయంలో కూడా తనదైన శైలిలో ఇసుక టిప్పర్లు, ట్రాక్టర్లు సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిఎస్పీలు శ్రీరామ్, నరసింహులు, గోవిందరాజులు, అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్‌లో శ్రీ వివేకానంద జూనియర్ కాలేజీ విద్యార్థుల ప్రతిభ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరు లోని శ్రీ వివేకానంద జూనియర్ కాలేజీ విద్యార్థులు జేఈఈ మెయిన్స్--2026 (సెషన్--1) పరీక్షలో విశేష ప్రతిభ కనబరిచారని కళాశాల నిర్వాహకులు భాస్కర్ నాయుడు, మహేంద్ర కుమార్ తెలిపారు. సోమవారం విడుదలైన ఫలితాల్లో పలువురు విద్యార్థులు అధిక పర్సంటైల్‌లు సాధించి కళాశాలకు కీర్తి ప్రతిష్టలు తెచ్చారని తమ కళాశాల కాలేజీకి చెందిన విద్యార్థులు ఎస్. బాలాజీ 94.72 పర్సంటైల్ సాధించి అగ్రస్థానంలో నిలిచారు. ఎస్. యాగ్నేష్ 94.35 పర్సంటైల్‌తో రెండో స్థానంలో, ఎస్. జశ్వంత్ 90.24 పర్సంటైల్‌తో మూడో స్థానంలో నిలిచారు. అదేవిధంగా ఎస్. భైష్ణవ్ (89.09), ఎస్. రుకేష్ (88.03), జి. మంహా (84.89), జి. గౌతమీ (83.48), పి. శివ (82.41), పి. లోక ప్రియా (81.00), కె. మనసా (80.95), ఎం. గాయత్రి (78.18), కె. గురుసంతోష్ (78.12), కె. బెస్వంత్ (77.15) పర్సంటైల్‌లు సాధించి మెరుగైన ఫలితాలు నమోదు చేశారు. విద్యార్థుల విజయంపై కాలేజీ ప్రిన్సిపాల్ హర్షం వ్యక్తం చేస్తూ, ఇది విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం మరియు అధ్యాపకుల అంకితభావానికి నిదర్శనమని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. మంచి ఫలితాలు సాధించడంలో సహకరించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కళాశాల నిర్వాహకులు మహేంద్ర కుమార్, భాస్కర్ నాయుడు ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ విజయంతో కళాశాల ప్రాంగణంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.



# వ్యక్తిగత విమర్శలకు దిగవద్దు.... అధికారం ఎవరికి శాశ్వతం కాదు

## - వైయస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి పి.యన్ నాగరాజు

**వి.కోట మేజర్‌న్యూస్ :** ఉత్తరంధ్ర రాజకీయాలని శాసించే శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ రాజకీయ చరిత్ర, అనుభవం తెలుసుకోకుండా సీనియర్ నేతపై జబర్దస్త్ కామెడీయన్ వికృత వీడియో. రాజకీయంగా విమర్శలు చేయడం సహజం..ఆయన గొంతును,ఆయన్ను అవమానిస్తూ తెలుగుదేశం పార్టీ మద్దత్తు ఉందని బరితెగింపుతో. హద్దులు దాటి ప్రవర్తించడం ఎంతవరకు సబబు? కిరాక్ ఆర్పీ గతంలో కూడా నా ప్రతి అడుగు వెనుక మా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉన్నాడని ఆర్థికంగా ఆయన చూసుకుంటాడు చెప్పిన సంగతి విదితమే. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మీరు మొహమాటస్తులు, దాన గుణం కలిగిన వ్యక్తి గతంలో కాంగ్రెస్ కంచుకోట ప్రస్తుతం వైయస్ ఆర్ సీపీ కంచుకోటలో మీరు మంచి మెజారిటీతో గెలిచారు అంటే 100% మీ వ్యక్తిగత ఇమేజ్. రాజకీయ విమర్శలు సహజం కానీ మేము మీకు ఒక్కటే విన్నవిస్తున్నాము. మీరు ఇటువంటి యాప్ గ్రేడ్ అల్పులని మీరు దగ్గరకి తీసి ప్రోత్సహించే కొద్ది మీకు ఉన్న మంచి పేరుపై నీలిమబ్బులు కమ్ముడం ఖాయం. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు కానీ పగ అనేది ఎప్పటికి శాశ్వతం. రేపటి రోజున జరిగే ఎన్నికల్లో ఇప్పటికే ఆత్మకూరు, ఉదయగిరి, కావలి, కందుకూరు నియోజకవర్గాలలో ఓటమి తథ్యం అనేది మీకు తెలిసిన విషయమే. ఈ తరుణంలో మీరు ఎంపీగా గెలిచేది కష్టమే. రేపటి రోజున అధికారం మారిన తరుణంలో కిరాక్ ఆర్పీ అనేవాడిని వైయస్ ఆర్ సీపీ సోషల్ మీడియా ట్రోల్స్ చేసిన తుడుచుకుని పోతాడు..కానీ అదే సోషల్ మీడియా మీపై కూడా ఇదే రకంగా దాడి చేస్తే మీరు సహించగలరా? మీపై గౌరవం నిలుపుకునే విధంగా మీ పెట్స్ ని అదుపులో ఉంచుకోవాలని ఒక వైఎస్.ఆర్.సిపి రాష్ట్ర కార్యదర్శిగా అభ్యర్థిస్తున్నాను. 2024 ఎన్నికల సమయంలో వేమిరెడ్డి వ్యక్తిగత జీవితం పై శ్రీరెడ్డి అనే ఒక మహిళ అసభ్యపద జాలంతో వీడియో చేస్తే ఆ వీడియో తీసే వరకూ వైయస్ ఆర్ సీపీ సోషల్ మీడియా వందల సంఖ్యలో కామెంట్స్ పెట్టారు రాజకీయంలో వ్యక్తిగత జీవితాలపై కామెంట్స్ వద్దు అని అది మా సభ్యత.



# ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయం

– ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా సమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వివిధ ప్రాంతాలు నుండి విచ్చేసిన ప్రజలను నేరుగా కలుసుకుని, వారి సమస్యలను వినతులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ప్రజలు సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యత. ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే వరకు నిరంతరం శ్రమిస్తాంఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కైలాసగిరి కొండ గిరి ప్రదక్షిణ

–వాహనాలకు అనుమతి లేదు : ఈవో టి బాపిరెడ్డి

శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ , శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం జ్ఞాన ప్రసూనాంబ సమేతంగా గురువారం గిరి ప్రదక్షిణ సందర్భంగా మార్పులు చేసినట్లు ఈవో టి బాపిరెడ్డి ఒక ప్రకటనలో తెలి పారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కైలాసగిరి కొండ గిరి ప్రదక్షిణ మార్గం గతంలో ద్విచక్ర వాహనములు, కార్లు ట్రాక్టర్లు వాహనాలలో భక్తులు ప్రదక్షణ సమయంలో వెళ్లేవారు. ప్రస్తుతం వాహనములో పూర్తిగా నిషేధించడం జరిగిందని తెలిపారు. శ్రీకాళహస్తి ఆలయ సిబ్బంది, పోలీసు వారు, సమిష్టిగా,పరిశీలన చేసి మధ్యాహ్నం రెండు గంటలు వరకు ఎటువంటి వాహనములు గిరి ప్రదక్షిణ రోడ్డు మార్గమున వెళ్లే దారిలో అనుమతించబోము అని తెలిపారు. స్వామి అమ్మవార్లను ప్రశాంతమైన వాతావరణంలో అల్లర్లకు సొండ్లకు దూరంగా భక్తి భావాలతో భక్తులు వెళ్లే ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాహనములను నిలుపుదల చేశామని అధికారులు వెల్లడించడం జరిగింది. భక్తులు శివనామ స్మరణతో కాలినడక ద్వారా గిరి ప్రదక్షిణ చేసుకోవాలని తెలిపారు.



# కుటుంబ సమగ్ర సమాచార సర్వే త్వరగా పూర్తి చేయండి

– కమిషనర్ ఎన్. మౌర్య



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రభుత్వం నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర సమాచార సర్వేని త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో కుటుంబ సమగ్ర సమాచార సర్వే, పన్నుల వసూళ్లు, ఎల్.ఆర్.ఎస్., బిపిఎస్ దరఖాస్తుల పరిష్కారం, నక్ష(రీసర్వే), పారిశుధ్యం, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై అన్ని విభాగాల అధికారులు, ఆన్లైన్ ద్వారా స్వర్ణ వార్డు కార్యదర్శులతో మంగళవారం కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర సమాచార సర్వేను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి కుటుంబంలోని వారి యొక్క ఆర్థిక, సామాజిక, విద్య తదితర స్థితిగతులను సమగ్రంగా తెలుసుకోవాలని తెలిపారు. నక్ష (రీసర్వే) పనులను గడువు లోపు పూర్తి చేసేలా అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుని పూర్తి చేయాలని తెలిపారు. పన్నులు సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ ప్రజలను కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఫైర్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, సర్వేయర్ కోటేశ్వరరావు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు,ఏసీపిలు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన సంస్కృత యోగా పోటీలు

– యోగా జీవన విధానంగా మార్చుకోవాలి
: విసి ప్రొ.ప్రహ్లాద ఆర్.జోషి



తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : మానవ జీవితంలో యోగ జీవన విధానంగా మార్చుకోవాలని, సామాజిక సేవగా యోగాన్ని సమాజంలో ప్రతి ఒక్కరికి అందించే కృషి చేయాలని కుమార భాస్కర వర్మ సంస్కృత ప్రాచ్య విద్యా విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ.ప్రహ్లాద ఆర్.జోషి అన్నారు. జాతీయ సంస్కృత వర్సిటీలో గత రెండు రోజుల పాటు జరిగిన అఖిల భారత సంస్కృత యోగా సంగమం మంగళవారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ యోగా సంగమం యోగ శాస్త్ర కౌశలాల్ని బయటకు తీయడానికి ఒక చక్కటి వేదికని వివరించారు. యోగా సామాజిక సేవ అని, యోగాను సమాజంలో ప్రతి వ్యక్తికీ పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ దేశంలోని 14 వర్సిటీల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు యోగా పోటీలలో పాల్గొనడం అభినందనీయమన్నారు. వర్సిటీలో యోగి వేమన యోగ పరిషత్తును ఏర్పాటు చేసి ప్రతి ఏడాది జనవరి 20వ తేదీన యోగి వేమన జన్మదినాన్ని పురష్కరించుకుని యోగా సంగమం కార్యక్రమాన్ని వర్సిటీలో నిర్వహిస్తామన్నారు. అనంతరం యోగా పోటీలలో ప్రతిభ చూపి విజేతలుగా నిలచిన విద్యార్థులకు, యోగా నిపుణులకు అతిథుల చేతుల మీదుగా జ్ఞాపికలు, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నందిగోష్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ తపన్ కుమార్ గడై, డీన్ ప్రొసర్ రజనీకాంత్ శుక్ల, ప్రొఫెసర్ విష్ణుభట్టాచార్యులు ప్రొఫెసర్ సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా సీబీఎస్ఈ పరీక్షలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా సీబీఎస్ఈ పదవ తరగతి, 12వ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. మంగళవారం తొలిరోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. పదవతరగతి పరీక్షలకు 98 శాతం, 12వ తరగతి పరీక్షలకు 97శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు పేర్కొన్నారు. వచ్చేనెల 9వరకు పదవతరగతి పరీక్షలు, ఏప్రిల్ 10వరకు ప్లస్-2 పరీక్షలు జరగన్నట్లు తెలిపారు.

# జయలక్ష్మికి ఘన సత్కారం..

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** అంకాల పరమేశ్వరి ఆలయ పాలకమండలి సభ్యురాలుగా నియమితులైన భాగవతుల జయలక్ష్మిని పలువురు కళాకారులు ఘనంగా సత్కరించారు. ఈ మేరకు మంగళవారం కళాకారులు రిటైర్డ్ ఉపాధ్యాయులు, అధ్యక్షులు కస్పా పద్మనాభం ఆధ్వర్యంలో పలువురు కళాకారులు భాగవతుల జయలక్ష్మిని శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అంకాల పరమేశ్వరి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులతో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్, సభ్యులు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, లోక ప్రభాకర్ నాయుడు, పోలే జనార్దన్ రెడ్డి సన్మానించిన వారిలో ఉన్నారు.



# ఎన్ ఎం కండ్రిగ విద్యార్థి చెన్నైలో గుర్తింపు

**తడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మాంబట్టు పంచాయతీలో ఉన్న అన్నం కండ్రిగ గ్రామానికి చెందిన శ్రీనివాస్ తేజ అను 9 ఏళ్ల బాలుడు చెన్నై బీచ్ రైల్వే స్టేషన్ లో రైల్వే పోలీసులు గుర్తించారు. గత కొన్ని నీళ్లు గా శ్రీనివాస్ తేజ గ్రామంలోని మేనమామ శరత్ సంరక్షణలో ఉంటూ అదే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్నాడు సోమవారం పాఠశాలకు వెళుతున్నట్లు ఇంట్లో చెప్పి తడ మండలం అక్కంపేట రైల్వే స్టేషన్ కు చేరుకొని రైలులో చెన్నై బీచ్ రైల్వే స్టేషన్ కు వెళ్లిపోయాడు రాత్రి ఒంటరిగా చెన్నై బీచ్ రైల్వేస్టేషన్లో సంచరిస్తుండగా రైల్వే పోలీసులు బాలుడిని చేరదీసి వివరాలు అడిగి తెలుసుకుని సూళ్లూరుపేట రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు వెంటనే సూళ్లూరుపేట పోలీసులు బాలుడు కుటుంబ సభ్యులకు తొలి పరిచయం అప్పగించారు దీంతో కుటుంబ సభ్యులు రైల్వే పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.



# శాప్ లీగ్ చెస్ పోటీలు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి శాప్ లీగ్స్ చెస్ టోర్నమెంట్ పోటీలు శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి శాప్ బోర్డు సభ్యురాలు ఇ.రజిని, ఏ బిందు, బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇ.రజిని మాట్లాడుతూ జిల్లాస్థాయి ప్రతిభవంతులైన క్రీడాకారులను గుర్తించి వారి నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర జాతీయస్థాయిలో పోటీలు నిర్వహించడమే శాప్ లక్ష్యమని పేర్కొన్నారు. ఇటువంటి క్రీడా పోటీలతో యువతలో స్పోర్ట్స్ ఉత్సాహాన్ని పెంచి ఆరోగ్యమైన జీవనశలిని ప్రోత్సహిస్తామని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎన్ శశిధర్ తెలిపారు. ఈ టోర్నమెంటు పోటీలలో బాల బాలికలతో పాటు వారి తల్లిదండ్రులు, కోచ్ లు, సిబ్బంది సుమారు 250 మంది పాల్గొన్నారు.



# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం విజయవంతం

– డాక్టర్ వి బాలకృష్ణ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం డా. ఎస్. వెంకటేశ్వర్ ఐఏఎస్, కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ చేతుల మీదగా ప్రారంభించబడి 1-19 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలందరికీ నులిపురుగు మందుల పంపిణీకి 4,97,311 మంది పిల్లలు లక్ష్యంగా 4,58,658 మంది పిల్లలకు 400 మి. గ్రా ఆల్బెండా జూల్ మాత్రలు పంపిణీ చేసినట్లు డాక్టర్ వి బాలకృష్ణ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు. కార్యక్రమం జిల్లాలోని అన్ని పాఠశాలలు అంగన్వాడి కేంద్రాలు, జూనియర్ కళా శాల నందు నిర్వహించారు. సదరు కార్యక్రమంలో ఏ కార ణం చేతనైనా పిల్లలు ముందు తీసుకోలేకపోయినచో వీరి కొరకు ఫిబ్ర వరి 24, 2026 న మాపప్ డే నిర్వహించారని తెలియజేసినారు. సదరు కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న, జ్యోతి, రాష్ట్ర నాణ్యత సలహాదారు,డాక్టర్ రెడ్డి ప్రసాద్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు, వైద్యాధికారులు, వసంత బాయి, పి డి ఐ సి డి ఎస్, కుమార్ డీఈవో, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు ఆశలు పాల్గొన్నారు.

## కల్వకుంట చెన్నకేశవులకు డాక్టరేట్ పురస్కారం




**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** నిరంతరం సామాన్యుల సేవలో తరిస్తూ తను స్థాపించిన ఆదరణ సేవ ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను తిరుపతి జీవకోనకు చెందిన కల్వకుంట చెన్నకేశవులకు అమెరికాకు చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సి డాక్టరేట్ పురస్కారంతో సత్కరించింది. చెన్నై భారతీయ విద్యా భవన్ లో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో మంగళవారం వర్సిటీ జాయింట్ డైరెక్టర్ గౌని నరసింహ గౌడ్, ఎండి ఆరిఫుద్దీన్ చేతుల మీదుగా చెన్నకేశవులు ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా దళిత బహుజన నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు చెన్నకేశవులకు అభినందనలు తెలియజేస్తూ సత్కరించారు. తన సేవలను గుర్తించి డాక్టరేట్ పురస్కారం అందించిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ప్రతినిధులకు చెన్నకేశవులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పురస్కారం తనపై మరింత సామాజిక బాధ్యతను పెంచిందని తెలియజేశారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అడివి నాతకుంట ఏపీ మోడల్ పాఠశాల నందు మంగళవారం డాక్టర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలలు




అంగన్వాడీ కేంద్రాల్లో హ్యాండ్ వాష్ కమ్ డెవర్మింగ్ డే కార్యక్రమం జరిగిందని, ఆరోగ్యంగా ఉన్న 1 నుండి 19 సంవత్సరాలు వయస్సు గల పిల్లలకు ఈరోజు మధ్యాహ్న భోజనం తర్వాత ఆల్బెండాజోలు మాత్ర ఇచ్చామని, అనారోగ్యంగా ఉన్న పిల్లలకు 24.2.26న మాత్రలు ఇవ్వబడతాయని తెలిపారు. ప్రైవేట్ హాస్పిటల్‌లో ఈ మాత్ర 25 రూపాయలు ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా ప్రతి ఆరు నెలలకు రక్తహీనత నివారణకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నదని. ఈ కార్యక్రమంలో సదా రెడ్డి, మోడల్ స్కూల్ కమిటీ చైర్మన్ లోకనాథం, స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు,వైద్య, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో శివాలయం

**– తహసీల్దార్ తనిఖీ**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రాపురం మండల పరిధిలోని రేఖలచేనుగ్రామ సమీపంలో ఉన్న జన్మస్థల శివాలయాన్ని మంగళవారం తహసీల్దార్ మధుసూదన్ రావు, డిప్యూటీ తహసీల్దార్ అన్వర్ భాషా సందర్శించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే: శివాలయం ప్రభుత్వ భూమిలో నిర్మించారంటూ పి.జి.ఆర్.ఎస్ ద్వారా అధికారులకు ఫిర్యాదు అందింది. ఈ ఫిర్యాదుపై స్పందించిన రెవెన్యూ బృందం క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, అర్జీదారుల ఫిర్యాదు మేరకు ఆలయ పరిసరాలను, భూమి రికార్డులను పరిశీలించామని తెలిపారు. నివేదిక అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం

**యాదమరి, మేజర్‌న్యూస్:** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్ నందు కాశిరాళ్ళ ఉపకేంద్రం నుంచి వైద్య సిబ్బంది, ఉపాధ్యాయ బృందం కలసి విద్యార్థులకు కడుపులో నులి పురుగులు ఏలా ఏర్పడుతాయి. వాటి వల్ల జరిగే



నష్టాలు, తెలియజేసినారు. అనంతరం విద్యార్థులకు అల్ బెండోజల్ మాత్రలు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో యం.పి.హెచ్.ఇ.ఒ మునీంద్రా రాజు, ఎన్,పి.హెస్.ఎన్, శైలజ, యం.ఎల్.హెచ్.పి కె. నిర్మల, యం.పి.హెచ్.ఎ. మహేశ్వరి, ఆశ వర్కలు శుభ, ప్రభావతి, ఇన్ చార్జి హెచ్ .యం.భాస్కర రెడ్డి, ఉపాద్యయులు కనకాచారి, మధుసూదన్, దామోదర్ రెడ్డి, చిట్టిబాబు, సుల్తాన్, ఆషా,రమాదేవి, కెఅరుణ సి.మహేష్, షణగ్మం, రాకేష్, రాజా, విద్యార్థులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలో గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం కోరారు. మంగళవారం మండలంలోని బొమ్మేపల్లిలో హౌసింగ్ లేఔట్ ను ఆయన పరిశీలించారు. అనంతరం బొమ్మేపల్లిలోని హౌసింగ్ లేఔట్ వద్ద ప్రధానమంత్రి అను సుచిత్ జాతి అభ్యుదయ యోజన కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న సిసి రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం వెదురుకుప్పం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన ఉద్యానవన శాఖ నిర్వహించిన రైతుల శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.కార్యక్రమంలో హౌసింగ్ ఇన్చార్జి ఏఈ ప్రభాకర్, వర్క్ ఇన్స్పెక్టర్ అంజి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

## అక్షర ఆంధ్ర ద్వారా విద్యా చైతన్యం పెంపొందించాలి

**– యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ను పక్కాగా నిర్వహించాలి**
**– ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను గడువులోగా సంతృప్తి స్థాయిలో పరిష్కరించాలి**
**– జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు.మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా,మునిసిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజన్, మండల, తదితర అధికారులతో వర్చువల్ గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు పరిష్కారంపై జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ను జిల్లాలో పూర్తి ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు కావడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరుతాయని తెలిపారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే సందర్భంగా కుటుంబ సభ్యుల వివరాలు, ఆదాయ సమాచారం, సామాజిక-- ఆర్థిక స్థితిగతులు పూర్తిగా పరిశీలించి నమోదు చేయాలి,డూప్లికేట్ ఎంట్రీలు, తప్పు సమాచారం నమోదు కాకుండా క్రాస్ వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయాలి,ప్రజలకు సర్వే ఉద్దేశ్యం, ప్రయోజనాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలి అని సూచించారు. సర్వే ప్రక్రియలో నిర్లక్ష్యం, తప్పుడు నమోదు జరిగితే సంబంధిత సిబ్బంది, అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రభుత్వ విధానాలకు పునాది లాంటిదని, దీన్ని అత్యంత బాధ్యతగా చేపట్టాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అక్షర ఆంధ్ర"అక్షరాస్యతను ప్రోత్సహించి ప్రతి పౌరుడిని చదువుకునే సామర్థ్యం కలిగినవారిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అక్షర ఆంధ్ర" కార్యక్రమం సమర్థవంతంగా అమలవుతుందని ఈ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యత నిర్మూలనతో పాటు సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజ్ మాండ్, ఖజానా అధికారి డిడిఓ నారాయణ రెడ్డి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ జగదీష్, సి పి ఓ రాజశేఖర్, వ్యవసాయ శాఖ అధికారి, ప్రసాదరావు, డిఎంఅండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, డి సి హెచ్ ఎస్ ఆనంద మూర్తి, ఆర్ అండ్ బి ఎస్ ఈ రాజా నాయక్,కార్మిక శాఖ అధికారి లాలు నాయక్, డి ఎస్ ఓ రాజు,అనిమల్ హస్బండ్రీ జెడి డాక్టర్ రవికుమార్, ల్యాండ్ అండ్ సర్వే అధికారి అరుణ కుమార్, భూగర్భ శాఖ అధికారి, బాలాజీ నాయక్, డి ఈ ఓ కుమార్, ఐ సి డి ఎస్ పిడి వసంతా బాయి, సంబందిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో విజయం విద్యార్థులు ప్రతిభ

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** జేఈఈ మెయిన్స్ ఫలితాల లో స్థానిక విజయం జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని విజయం విద్యాసంస్థల అధినేత డాక్టర్ తేజో మూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ కళాశాల చెందిన శరవణ 91.4, ప్రణవ్ 90.3, పూర్ణచంద్ర 86.5, తేజో కృష్ణ 84.2, కుశాల్ కుమార్ రెడ్డి 82.4 జేఈఈ మెయిన్స్ ర్యాంకుల్లో ముందు వరుసలో నిలిచారు. మరో 18



మంది విద్యార్థులు జే ఈ ఈ అడ్వాన్స్ కు అర్హత సాధించారు. ఈ సందర్భంగా విద్య సంస్థల అధినేత డా. ఎం. తేజోమూర్తి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థు లను అభినందించి రాబోవు రోజులలో మరిన్ని ఉన్నతమైన ఫలితాలు సాధించడానికి అవసరమైన కృషి చేయాలనీ సూచించారు. ఈ అభినందన కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డా ఎం శైలజ మూర్తి , అధ్యాపకులు పాల్గొన్నారు.

## నేడు పారిశ్రామిక వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

**– ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి**

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు,కడప, అన్నమయ్య, అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికై బుధవారం వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుగా ఇప్పటికే "డయల్ యువర్ సిఎండి", "డయల్ యువర్ ఎస్ఈ", "కరెంటోళ్ళ జనబాట"లాంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది. అదేవిధంగా ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలో పారిశ్రామిక విద్యుత్ సమస్యల్ని త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుగా సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో బుధవారం ఉదయం 10:30గం॥ల నుంచి 11:30గం॥ల వరకు "పారిశ్రామిక వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక"ను నిర్వహించనున్నట్లు అని చెప్పారు. జిల్లా స్థాయిలో సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయంలో ప్రతి నెలా మొదటి బుధవారం ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. సూపరింటెండింగ్ ఇంజనీర్ పరిధిలో పరిష్కారానికి నోచుకోని పారిశ్రామిక విద్యుత్ సమస్యలను ప్రతి నెలా మూడవ బుధవారం తిరుపతిలోని ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమం ద్వారా నేరుగా సిఎండిని కలిసి ఆ సమస్యల్ని విన్నవించవచ్చని తెలిపారు.తద్వారా విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడుతామన్నారు. వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా తమ విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని సిఎండి వివరించారు.

## చారాల జడ్పీ ఉన్నత పాఠశాల తనిఖీ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని చారాల జడ్పీ ఉన్నత పాఠశాలను మంగళవారం చౌడేపల్లి ఎం ఆర్ ఓ పార్వతి తనిఖీ చేశారు. ఆమె విద్యార్థినులకు గుడ్‌టచ్ బాడ్‌టచ్ గూర్చి తెలిపి విద్యార్థులకు స్కూల్ నందు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే వాటిని పరిష్కరిస్తారని తెలిపారు.



## ఉత్తమ ఉపాధ్యాయుడిగా డాక్టరేట్ పొందిన జయచంద్రారెడ్డి

**వి.కోట మేజర్‌న్యూస్ :** మండలంలోని ముదరందొడ్డి పంచాయతీ నడమంత్రం గ్రామానికి చెందిన యువకుడికి ప్రసిద్ధ సంస్థ "గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ" ద్వారా గౌరవ




డాక్టరేట్ లభించింది. నడమంత్రంలో నివసిస్తున్న రైతు రామకృష్ణారెడ్డి కుమారుడైన జయచంద్ర రెడ్డి బెంగళూరులోని జిగాని,ఆనేకల్, చందాపురాలలో అనేక విద్యాసంస్థలలో విద్యార్థులకు విశేష విద్యాసేవలు అందించాడు. ఎం ఎస్సీ , ఎం ఎడ్ , ఎంబీఏ చదివి 22 సంవత్సరాలుగా వివేకానంద కేంద్రీయ విద్యాలయ, నవోదయ విద్యాలయ , బృందావన గ్రూపు విద్యాసంస్థల్లో , బెంగళూరు కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ లలో అద్భుత పనితీరు ప్రదర్శిస్తూ పలువురు మన్ననలు అందుకుంటున్నాడు. ఈ క్రమంలో తాలూకా ఆన్‌ఎయిడెడ్ స్కూల్ యూనియన్ వారిచే బెస్ట్ అవుట్స్టాండింగ్ ఫెసిలిటేటర్ (కే ఏ ఎం ఎస్ సంస్థ) అవార్డు ,బెస్ట్ లెక్చరర్, వివేకానంద అకడమిక్ ఎకలెన్స్ అవార్డులను పొందాడు. అమెరికాలోని డాల్వేర్ లో రిజిస్టర్ కాబడి, భారత యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ వరిచ్చే గుర్తింపు పొంది వేలాదిమందికి సేవా దృక్పథంతో ఉచిత ఆన్లైన్ కోచింగ్ అందిస్తున్న గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ సమాజంలో అన్ని రంగాల్లో విశిస్తేవలు చేస్తున్న వారికి గౌరవ డాక్టరేట్ తో సత్కరించడం అనేక సంవత్సరాలుగా జరుగుతోంది. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ ఫౌండర్ మాన్యుయెల్ , వైస్ ఛాన్సలర్ వెంకటేశన్, ఐఏఎస్ -తమిళనాడు మాజీ ప్రిన్సిపాల్ సెక్రటరీ సంపత్ కుమార్ , కడప జిల్లా మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ , మిసెస్ ఇండియా- ఫిట్నెస్ కోచ్ జయమహేష్ , చెన్నై సిటీ పోలీస్ కమీషనర్ రజని, మాయన్నార్ దేశ కౌన్సిల్ సభ్యులు రంగనాథన్, అంతర్జాతీయ న్యాయ నిపుణుడు శ్రీనివాస రావు , చెన్నై క్రైమ్ ఏఎస్పీ తంగరాజన్ , భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జాతీయ కమిషనర్ సుకుమార్ , కలకత్తా కి చెందిన సుభాష్ సాహా, కర్ణాటకకు చెందిన డా. రామచంద్ర, తెలంగాణకు చెందిన వరుసగా ఆరుసార్లు ఎంఎల్ఏ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో చలివేంద్రం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని తూర్పు మగసాలు సర్కిల్ నందు మంగళవారం ప్రజా సంఘాల నాయకులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని నెక్కుంది పంచాయతీ కొండపైన వెలసిన అగస్త్రీశ్వర స్వామి వారి ఆలయం నందు రథోత్సవము, తిరునాలు సందర్భంగా ఇటువైపు వెళ్లే భక్తులకు మంచినీరు, పానకము, మజ్జిగను పంపిణీ చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ పేట రాజన్న, కుమార్ ,భారతీయ అంబేద్కర్ సేన నియోజకవర్గ ఇంచార్జ్ మర్లపల్లి సుబ్రహ్మణ్యం టౌన్ ఇంచార్జ్ మారెమ్మ గుడి రెడ్డప్ప, రూరల్ ఇంచార్జ్ భారతీయ అంబేద్కర్ సేన కంటేపల్లి గంగరాజు , తూర్పు మగసాలు చంద్రన్న, తోపు మట్టం నారాయణస్వామి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల సంక్షేమ కవరేజ్‌లో గణనీయ పురోగతి



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండల పరిధిలో ప్రభుత్వం అమలు చేస్తున్న పిల్లల సంక్షేమ కార్యక్రమాల్లో గణనీయ పురోగతి నమోదైంది. మొత్తం 2,797 మంది పిల్లలను కవరేజ్ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 2,711 మందికి అవసరమైన సేవలు అందించారు. దీంతో మండలంలో పిల్లల కవరేజ్ దాదాపు పూర్తిస్థాయికి చేరుకుంది. మిగిలిన కొద్దిమంది పిల్లలను త్వరలో నిర్వహించనున్న 'మాప్-అప్' కార్యక్రమం ద్వారా కవరేజ్ చేస్తామని సంబంధిత అధికారులు తెలిపారు. డాక్టర్ రశ్మిత మాట్లాడుతూ,ఎవరూ సేవల నుండి తప్పిపోకుండా ఇంటింటి సర్వేలు, ఫీల్డ్ విజిట్లు నిర్వహిస్తూ అర్హులైన పిల్లల వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పిల్లల ఆరోగ్యం, పోషణ, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమిష్టిగా పని చేయడం వల్లే ఈ స్థాయి పురోగతి సాధ్యమైందని డాక్టర్ రస్మిత అన్నారు.మాప్-అప్ పూర్తయ్యాక మండలంలో లక్ష్యాన్ని శాతం శాతం సాధించాలనే ఉద్దేశంతో అధికారులు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు.

## ఆర్ అండ్ బి రోడ్డు స్థలం ఆక్రమణ

**- పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు**

**- ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు, ప్రజలు**



**తడ, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చిన్నమాంబ గ్రామం నందు శివాలయం ఎదురుగా ఆ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఏకంగా ఆర్ అండ్ బి రోడ్డు స్థలాన్ని ఆక్రమించి దుకాణాలు కట్టేశారు దీంతో విషయం తెలుసుకున్న గ్రామస్తులు, వాహనదారులు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారు. కొంతమంది గ్రామస్తులు ఆక్రమణదారుడుని రోడ్డు స్థలం ఎలా ఆక్రమిస్తావని ప్రశ్నించగా నా ఇష్టం నా స్థలం రోడ్డు వరకు ఉంది మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని తెగేసి చెప్పడంతో ఏమి తోచేది లేక గ్రామస్తులు ఎవరికీ తెలపాలో అర్థం కాక గ్రామస్తులు గ్రామ పెద్దలకు తెలపడంతో గ్రామ పెద్ద కూడా వెళ్లి అడిగినప్పటికీ అతను ఎలాంటి సమాధానం లేకపోవడంతో ఆర్ అండ్ బి అధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారు. నిత్యం ఆటోలు ద్విచక్ర వాహనాలు ప్రజలు తిరుగే రోడ్డుపై ఇలా రోడ్డును ఆక్రమించేసి దుకాణాలు కట్టడం సమంజసం కాదని ప్రజలు కోరుతున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఆక్రమణదారుడుపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పరీక్ష ఏదైనా ర్యాంకులు నారాయణదే

**- ర్యాంకులతో మరోసారి సత్తా చాటిన విద్యార్థులు**

**- జేఈఈ మెయిన్స్ ఫలితాలలో జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పరీక్ష ఏదైనా జాతీయ స్థాయి ర్యాంకులు సాధించాలంటే నారాయణ కళాశాల విద్యార్థులకే సాధ్యమని డీజీఎం కొండల రావు పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మార్ పల్లిలోని నారాయణ కళాశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జేఈఈ మెయిన్స్ సెషన్-1 ఫలితాలలో జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం నారాయణకే దక్కిందని, మా విద్యార్థి నరేంద్రబాబుగారి మహిత్ 100 పర్సెంటైల్ సాధించడం కళాశాలకు గర్వకారణమన్నారు. అలాగే తిరుపతి నారాయణ కళాశాలలో 99పర్సెంటైల్ పైన పదుల సంఖ్యలో విద్యార్థులు సాధించారని, వీరితో పాటు 100మంది విద్యార్థులు 90పర్సెంటైల్ మార్కులు సాధించి సత్తాచాటారని కొనియాడారు. ఏజీఎం శ్రీనివాసులు మాట్లాడుతూ నారాయణ కళాశాల విద్యార్థులు జేఈఈ మెయిన్స్ లో సాధించిన ఫలితాలు అనిర్వచనీయమని, శ్రమించిన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం పుష్పగుచ్చాలు, స్వీట్లు అందించి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ శ్రీనివాసరావు, ఏజీఎం గోపి, ప్రిన్సిపల్ సుధాకర్, అధ్యాపకులువెంకట కిరణ్, చిట్టిబాబు, దుర్గాప్రసాద్, పనింద్ర పాల్గొన్నారు.



## రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు పెద్దపేట..

**-రాష్ట్ర బీసీ సాధికార కమిటీ సభ్యులు**



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీసీ కులాలకు పెద్దపీట వేసి బీసీ కులాల అభివృద్ధి కోసం 51 వేల కోట్లు కేటాయించడం అభినందించదగ్గ విషయమని టిడిపి నేతలు,రాష్ట్ర బీసీ సెల్ సాధికార కమిటీ సభ్యులు పెరుమాళ్ మధుబాబు,జగన్నాథం,కొండా రామారావు తెలిపారు.మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ..టిడిపి అంటేనే బీసీల పార్టీ అని,ఆ విషయం నాటి స్వర్గీయ నందమూరి తారక రామారావు నుండి నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వరకు నిరూపితమైందన్నారు. బీసీలను విద్య పరంగా,ఆర్థికంగా, రాజకీయంగా ఎదగడానికి అన్ని అవకాశాలు కల్పించిన ఏకైక పార్టీ టిడిపి అని కొనియాడారు.రాష్ట్రంలో అనిస్థితి నెలకొల్పడానికి,తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి వైసిపి నిరంతరం ప్రజలను తప్పుదోవ పట్టించడానికి విష ప్రచారం చేయడం దారుణమన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో లక్షల కోట్ల పెట్టుబడులు,పెద్ద పెద్ద కంపెనీలు,ఆఖరికి బిల్ గేట్స్ లాంటి ప్రపంచ దిగ్గజ వ్యక్తి మన రాష్ట్రానికి రావడం చంద్రబాబు విజన్ కు నిదర్శనం అన్నారు. అదే జగన్ పాలనలో రాష్ట్రానికి ఒక్క కంపెనీ రాకపోగా,ఉన్న వాటిని తరిమేయడం, యువతకు ఒక్క ఉద్యోగం కూడా కల్పించకపోవడం, ఆయన చేసిన అవినీతి, అరాచక,పాపాలకు తలూపిన ఐఏఎస్,ఐపీఎస్ లు జైలు పాలు అయ్యారని ఎద్దేవా చేశారు.టిడిపి పాలనలో బీసీలకు ఆదరణ పథకం కింద వారి వారి కులాలకు చెందిన పనిముట్లను, సబ్సిడీ రుణాలను అందజేయడం జరిగిందన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం వాటిని రద్దు చేయడం బాధాకరమన్నారు. త్వరలో బీసీ రక్షణ చట్టాన్ని తీసుకురావడం శుభపరిణామం అన్నారు. కొంతమంది వైసిపి పేటీఎం బ్యాచ్ అవాకులు చావాకులు పేలుతున్నారు. ఈ విధంగా నోరు పారేసుకున్న వారి బతుకు ఏమైందో ఒకసారి గుర్తు చేసుకుని ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకుని ప్రవర్తిస్తే బాగుంటుందన్నారు. సమావేశంలో బీసీ సెల్ సాధికార కమిటీ సభ్యులు ఆముదాల తులసీదాస్,కరాటే చంద్ర, కోనంగి శ్రీరాములు,జ్ఞాన శేఖర్, శంకర భక్తవత్సలం అశోక్,రవి,జ్యోతి కుమార్,మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ లో నగర టాపర్ గా చైతన్య కళాశాల విద్యార్థి

**- చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ శివకుమార్**



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఒత్తిడి లేని నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చిత్తూరు నగరం గాంధీరోడ్డు నందు గల శ్రీ చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ శివకుమార్ తెలిపారు. సోమవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ లో శ్రీ చైతన్య కళాశాల విద్యార్థి మానసకృష్ణ 99.42 పర్సంటైల్ మార్కులు సాధించి చిత్తూరు నగర టాపర్ గా నిలిచారని తెలిపారు. దీంతో ఆ కళాశాల అధ్యాపకులు మంగళవారం ఉదయం కళాశాల ముందు టపాకాయలు పేల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శివకుమార్ మీడియాతో మాట్లాడుతూ తమ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మానసకృష్ణ జేఈఈ మెయిన్స్ లో ఉత్తమ ప్రతిభ చాటి చిత్తూరు నగర టాపర్ గా నిలవడం హర్షనీయమన్నారు. చిత్తూరు నగరం గిరింపేటకు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ వినోద్ కుమార్, ఆయన సతీమణి, ప్రభుత్వ టీచర్ ప్రసన్నలక్ష్మి ప్రోత్సాహం, విద్యార్థి కృషి, కళాశాల అధ్యాపకుల ప్రణాళికాబద్ధ బోధన విద్యార్థి మానస కృష్ణ జేజేఈ మెయిన్స్ లో నగర టాపర్ గా నిలవడానికి దోహదపడ్డాయన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తో పాటు కళాశాల అధ్యాపకులు విద్యార్థిని అభినందించారు.




## జేఈఈ ఫలితాలలో సత్తా చాటిన ఎంజిఎం జూనియర్ కాలేజ్ విద్యార్థులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ జేఈఈ మెయిన్స్ సెషన్-1 ఫలితాలలో ఎంజీఎం కాలేజ్ విద్యార్థులు హర్షవర్ధన్-74.05, కౌశిక్-79.10. పవన్ సాయి-54.94, మధు హాసిని-86.41 నలుగురు విద్యార్థులు జేఈఈ మైన్స్ లో క్వాలిఫై అయ్యి జేఈఈ అడ్వాన్సుడికి అర్హత సాధించారు. జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో అర్హత సాధించిన విద్యార్థులను ఎంజిఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ విద్యార్థులను అభినందిస్తూ ఇంకా మరెన్నో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి మంచి ఉత్తీర్ణత సాధించాలని అదేవిధంగా మా ఎంజిఎం ఇన్స్టిట్యూషన్స్ విద్యార్థులను కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అయ్యే విధంగా డిజిటల్ బోర్డ్స్ విధానంలో బోధన చేస్తున్నట్లు అదేవిధంగా మా లెక్చరర్స్ శ్రమ, పట్టుదలతో విద్యార్థులను తీర్చిదిద్దునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్, ఎంజిఎం కాలేజ్ ప్రిన్సిపల్ వి. ఎస్ రత్నం పాల్గొన్నారు.







## జేఈఈ మెయిన్స్-2026లో పీఎస్ఎన్ శ్రీ వివేకానంద జూనియర్ కాలేజీ విద్యార్థుల ప్రతిభ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించే కీలకమైన జాయింట్ ఎంట్రన్స్ ఎక్సమినేషన్ - మెయిన్ (జేఈఈ మెయిన్స్-2026) జనవరి సెషన్--1 ఫలితాలలో చిత్తూరు లోని పీఎస్ఎన్ శ్రీ వివేకానంద జూనియర్ కాలేజీ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి మరో సారి తమ సత్తా చాటారని కళాశాల కరస్పాండెంట్ పి. సత్యనారాయణ తెలిపారు .సోమవారం ప్రకటించిన ఫలితాలలో కళాశాల విద్యార్థులు అత్యుత్తమ పర్సెంటైల్‌లు సాధించి సంస్థకు గర్వకారణంగా నిలిచారని, పట్టుదల క్రమశిక్షణతో కూడిన సాధన, సమర్థవంతమైన అకడమిక్ ప్రణాళిక ఈ విజయాలకు బాటలు వేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పరీక్షలో కళాశాల విద్యార్థి డి. విష్ణు సాయి 98.55 పర్సెంటైల్ సాధించి టాప్ స్థానంలో నిలిచాడు. బి. సాయి తోషిత్ 96.81 పర్సెంటైల్, ఎ.వి. జోతిష్ 95.15 పర్సెంటైల్, సి. గీతిక 93.22 పర్సెంటైల్, వి.ఎన్. రోషిని 93.10 పర్సెంటైల్ సాధించి అద్భుత ప్రతిభ కనబరిచారు. వీరి ఫలితాలు సంస్థలో విద్యా ప్రమాణాలు ఎంత ఉన్నతంగా ఉన్నాయో తెలియజేస్తున్నాయి.అదే విధంగా ఎస్. గణేష్ (92.93), కె. ప్రజ్వల (92.88), కె. జుహితా రాజ్ (90.54), కె. సోమ శేఖర్ రెడ్డి (89.64), జి. మోక్షిత్ రెడ్డి (89.19), డి. శ్రీశాంత్ రెడ్డి (89.09) తదితరులు 85కు పైగా పర్సెంటైల్ సాధించి మెరుగైన ఫలితాలు సాధించారు. మొత్తం 24 మంది విద్యార్థులు 80కు పైగా పర్సెంటైల్ సాధించడం విశేషంగా నిలిచింది. ఈ ఫలితాలు చిత్తూరు జిల్లాలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా కళాశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చాయని, విద్యార్థుల నిరంతర కృషి, తల్లిదండ్రుల సహకారం, అధ్యాపకుల సమర్థవంతమైన మార్గదర్శకత కలిసివచ్చిన ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ప్రతీ విద్యార్థి వ్యక్తిగత సామర్థ్యాన్ని గుర్తించి ప్రత్యేక అకడమిక్ ప్లాన్‌తో శిక్షణ అందించామని, మాక్ టెస్టులు, డౌట్ క్లారిఫికేషన్ సెషన్లు, రివిజన్ క్యాంపులు వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు.ప్రిన్సిపాల్ నాగరాజు శెట్టి మాట్లాడుతూ, విద్యార్థుల విజయంతో కళాశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయని తెలిపారు. భవిష్యత్తులో జాయింట్ ఎంట్రన్స్ ఎక్సమినేషన్ - అడ్వాన్స్డ్ (జేఈఈ అడ్వాన్స్‌డ్) ఇతర జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని చెప్పారు. ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించడం సంస్థ ధ్యేయమని పేర్కొన్నారు.విజేతలైన విద్యార్థులను తల్లిదండ్రులు, అధ్యాపకులు, సహ విద్యార్థులు అభినందించారు. కళాశాల ప్రాంగణంలో విద్యార్థులను సత్కరించి, మిఠాయిలు పంచుకుని ఆనందాన్ని పంచుకున్నారు. క్రమబద్ధమైన ప్రణాళిక, సాంకేతిక ఆధారిత బోధన విధానం, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం కలిసి పనిచేయడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని నిర్వాహకులు వెల్లడించారు.



## జేఈఈలో ఫలితాలలో శ్రీచైతన్య ప్రభంజనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎన్టీఏ విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ సెషన్-1 ఫలితాలలో తిరుపతి శ్రీచైతన్య కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇందులో విద్యార్థులు టీవీఎస్ శర్మ 99.98, ఫణికుమార్ 99.95, రఘు 99.55, రాజేశ్వర్ 99.46, మనస్ కృష్ణ 99.42, ఎస్ హరి 99.14, సాయిమోహిత్రెడ్డి 99.12, మోహిత్ 99.11 పర్సెంటైల్ సాధించినట్లు డైరెక్టర్లు సుష్మశ్రీ, నాగేంద్ర కుమార్ తెలిపారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులను, నిరంతరం కృషి చేసిన అధ్యాపకులను వారు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం బీవీ ప్రసాద్, డీన్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ బెట్టింగ్‌పై జిల్లా పోలీసుల ఉక్కుపాదం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లాలో ఆన్లైన్ బెట్టింగ్ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయని, ఇటువంటి అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఐపిఎస్, ఇదివరకే స్పష్టమైన ఆదేశాలు జారిచేసి ఉన్నారు తెలిపారు. ఈ నేపథ్యంలో తిరుపతి పట్టణం బైరాగిపట్టెడ పద్మావతి పార్క్ సమీపంలో ఆన్లైన్ క్యాసినో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ.7,48,000 నగదు, ఒక ల్యాప్‌టాప్, 04 మొబైల్ ఫోన్లు మరియు 04 పేటీఎం క్యూఆర్ కోడ్ బాక్సులను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, డీఎస్పీ ఎం.భక్తవత్సలం పర్యవేక్షణలో తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసులు, ఎస్ఐలు ఓ.రామస్వామి, జి.ప్రసాద్ క్రైమ్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టి ముద్దాయిలను అరెస్టు చేశారు. నిందితులు ఎస్.విన్.ఎక్స్ఛేంజి కింగ్ ఎక్స్ఛేంజి వంటి యాప్‌ల ద్వారా అమాయక ప్రజలను ఆకర్షించి క్యాసినో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ కమిషన్ రూపంలో అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. గత సంవత్సరం నుండి ఈ కార్యకలాపాలు





కొనసాగిస్తూ అనేక మంది ప్రజలు లక్షల రూపాయలు నష్టపోయినట్లు తెలిసింది. పరారీలో ఉన్న మరికొంతమంది నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. జిల్లా పోలీసులు హెచ్చరిస్తూ ఆన్లైన్ బెట్టింగ్ యువత భవిష్యత్తును దెబ్బతీసే ప్రమాదకర అలవాటు అని పేర్కొంటూ ప్రజలు, ముఖ్యంగా యువత, క్రింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.



## ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

మండలకేంద్రమైన పెళ్లకూరు రెవిన్యూ కార్యాలయం ఎదుట విద్యుత్ తీగలు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. విద్యుత్ స్తంబాలు నేలకు ఒరగడంతో విద్యుత్ తీగలు మనిషి చేతికి అందేలా వేలాడుతున్నాయి. రెవిన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు,కార్యాలయలానికి వస్తున్న భూ భాదితులు విద్యుత్ తీగలు చూసి భయభ్రాంతులకు గురి అవుతున్నారు. గత వారం రోజుల నుండి దర్శనమిస్తున్న విద్యుత్ అధికారులు వాటిని తొలగించడం లేదు. విద్యుత్ అధికారులు మాత్రం తనకేమి పట్టనట్లు వ్యవహారిస్తున్నారని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ స్పందిస్తారా లేక ప్రమాదం జరిగితే స్పందిస్తారా వేచి చూడాలి మరి. **పెళ్లకూరు, మేజర్‌న్యూస్**



## శ్రీకాళహస్తీశ్వరుడుకి కాణిపాకం వరసిద్ధిని పట్టు వస్త్రాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానం 2026 మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా మంగళవారం శ్రీ జ్ఞాన ప్రసునాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వార్లకు స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం వారిచే పట్టు వస్త్రములు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ సురేష్ బాబు (మణి నాయుడు), సభ్యులు, కాణిపాకం ఆలయ ఈఓ పెంచల కిషోర్, ఎఈఓ ధనపాల్, కోదండం, వేద పండితులు, సిబ్బంది, శ్రీకాళహస్తి ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, సభ్యులు సురేంద్రబాబు చైర్మన్ నాగరాజు నాయుడు, శ్రీపతి సతీష్, నరేష్, శివప్రసాద్, అనసూయమ్మ, కృష్ణవేణి, వసంతమ్మ వాణి, పరిమళా సోమశేఖర్ నాయుడు, బాపిరెడ్డి, కృష్ణారెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, సుదర్శన్, రవి, సిబ్బంది పాల్గొన్నారు.





## శ్రీ కపిలేశ్వరాలయంలో వైభవంగా త్రిశూలస్నానం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన మంగళవారం ఉదయం త్రిశూలస్నానం వైభవంగా జరిగింది. ఉదయం 6.30 నుంచి 9 గంటల వరకు శ్రీ నటరాజ స్వామివారు సూర్యప్రభ వాహనంపై అన్నారావు సర్కిల్ వరకు వెళ్లి తిరిగి ఆలయానికి చేరుకున్నారు. భక్తులు కర్పూర హారతులు సమర్పించారు. ఉదయం 9 గంటలకు అర్చకులు శాస్త్రోక్తంగా త్రిశూలస్నానం నిర్వహించారు. కపిలేశ్వరస్వామివారి ఆయుధమైన త్రిశూలానికి స్నపన తిరుమంజనం నిర్వహించి శాంతి చేకూర్చారు. పూర్ణాహుతి, కలశోద్వాసనం, మూలవర్లకు కలశాభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు



ధ్వజావరోహణంతో శ్రీకపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. రాత్రి 8 నుండి 10 గంటల వరకు రావణాసుర వాహనసేవ జరుగనుంది. హరిబ్రహ్మాదులకే లభ్యం గాని పవిత్రపాదపద్మాలను హృదయ చక్రంలో నిలుపుకొని నిత్యం ధ్యానం చేసిన రాక్షసభక్తుడు రావణుడు. తపస్సంపన్నుడైన రావణుడు పరస్త్రీని చెరబట్టడమనే దుర్మార్గానికి పాల్పడటం, శిష్టులైన దేవతలకు హాని తలపెట్టడం వల్ల రామబాణానికి హతుడయ్యాడు. ఇలాంటి రావణుడిని వాహనంగా చేసుకుని శ్రీకపిలేశ్వరస్వామి భక్తులకు దర్శనమిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ చంద్ర శేఖర్, ఆలయ అర్చకులు విశేషంగా భక్తులు పాల్గొన్నారు.







## జేఈఈ ఫలితాలలో సత్తాచాటిన అశ్వమేధ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎన్టీఏ విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ సెషన్-1 ఫలితాలల్లో అశ్వమేధ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంతా కళాశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డైరెక్టర్లు అబ్దుల్ ఇశ్రత్, టీఎం గోవర్ధన్ మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు కే సంధ్య 99.2, అఖిల్ 98.18, ఉషశ్రీ 97.13 పర్సెంటైల్ సాధించడం గర్వకారణమన్నారు. అలాగే సుమారు 30 మంది విద్యార్థులు మంచి పర్సెంటైల్ సాధించి జేఈఈ మెయిన్స్ లో అర్హత సాధించారని తెలిపారు. ఏప్రిల్లో జరిగే సెషన్-2 పరీక్షలో సైతం మరింత మంది విద్యార్థులు ప్రతిభ చూపి అడ్వాన్స్ పరీక్షలకు అర్హత సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రతిభకు కారకులైన అధ్యాపకులను ఈ సందర్భంగా వారు అభినందించారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు పుషగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుమతి, అధ్యాపకులు పాల్గొన్నారు.




ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232



## "యాస్కి" కమిటీ నివేదికను బయట పెట్టాలి

**–స్విమ్స్ కార్మికులకు న్యాయం చేయాలి : సిఐటియు డిమాండ్**

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** కార్మికులకు సంబంధించిన "యాస్కి"నివేదికను బయటపెట్టి కార్మికులకు వేతనాలను తక్షణం పెంచి స్విమ్స్ కార్మికులకు న్యాయం చేయాలని సిఐటియు నగర ఉపాధ్యక్షుడు,స్విమ్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ టిటిడి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గత ఏడాది తమ న్యాయమైన హక్కుల కోసం కార్మికులు చేసిన సమ్మె సందర్భంగా మూడు నెలల్లో సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చినా..ఆ గడువు ముగిసి 7 నెలలు పూర్తి అయినా ఒక్క హామీ అమలు కాలేదన్నారు.ప్రస్తుతం ఇస్తున్న 13,500 వేతనం సరిపోక 800 మంది కార్మికులు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకుని విధులు నిర్వహిస్తున్నారని వాపోయారు.కార్మికుల వేతనాలు పెరగకపోవడానికి ఆటంకంగా ఉన్నటువంటి శానిటేషన్ హోదాను తక్షణం తొలగించి,గతంలో లాగా వార్డుబాయిలుగా పరిగణించి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.సమ్మె కాలంలో అధికారులు అంగీకరించిన అన్ని డిమాండ్లను తక్షణం అమలు చేయాలని సిఐటియు తరపున తమ డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేయడానికి అయినా తాము వెనకాడబోమన్నారు. సమావేశంలో స్లిమ్స్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి. రవి, నగర కార్యదర్శి మాధవ్,బుజ్జి,సూరి, గోపి,మోహన్,మారి ముత్తు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉన్నతి పొందిన దేవప్రసాద్ కు గణ సన్మానం



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** సిపిఓ. చిత్తూరు వారి కార్యాలయం నందు పర్యవేక్షకులు 39 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసి గణాంక అధికారిగా పదోన్నతి పై సి.పి.ఓ. కార్యాలయం పుట్టపర్తి కి బదిలీ అయిన దేవ ప్రసాద్ ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు కేవీ రాఘవులు, కార్యదర్శి రమేష్, సిపిఓ శ్రీనివాసరావులు మంగళవారం ఘనంగా సత్కరించారు. తన పదోన్నతికి సహకరించిన ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు , రాష్ట్ర ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు విద్యాసాగర్ , ప్రధాన కార్యదర్శి డి.వి. రమణ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జగన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బంగారు తాళిబొట్లు పంపిణీ

**– మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం శుభ సందర్భంగా స్వామి అమ్మవార్లతో పాటు కళ్యాణం చేసుకోబోతున్న నూతన వధూవరులకు జగన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బంగారు తాళిబొట్లు, నూతన వస్త్రాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం 07:30 గ.లకు శ్రీకాళహస్తి పట్టణం బియ్యపు కృష్ణ రెడ్డి మండపం సూపర్ బజార్ వద్ద పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

## ప్రముఖుల పర్యటనలతో రాష్ట్రానికి లాభం లేదు

**– నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం పై ప్రభుత్వం దృష్టి పెట్టాలి**
**– మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్ విమర్శలు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రముఖ పారిశ్రామికవేత్త బిల్ గేట్స్, మాజీ అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ వంటి ప్రముఖుల ఆంధ్రప్రదేశ్ పర్యటనల వల్ల రాష్ట్రానికి, కుప్పం ప్రాంతానికి ఎటువంటి ప్రయోజనం కలగలేదని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతామోహన్ విమర్శించారు. మంగళవారం కుప్పం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వచ్చిన బిల్ గేట్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆధునిక వ్యవసాయం గురించి మాట్లాడినా, ఆ పర్యటనల ఫలితంగా రాష్ట్రానికి ఎలాంటి ప్రత్యక్ష అభివృద్ధి కనిపించలేదని ఆయన అన్నారు. గతంలో బిల్ క్లింటన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించినప్పటికీ ప్రజలకు ఉపయోగపడే మార్పులు కనిపించలేదని పేర్కొన్నారు. కుప్పం ఎమ్మెల్యేగా దాదాపు 30 సంవత్సరాలుగా కొనసాగుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి విషయమై ప్రజలు స్వయంగా కుప్పం రైల్వే స్టేషన్‌ను సందర్శిస్తే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయని విమర్శించారు. ఉపాధి అవకాశాలు లేకపోవడంతో వందలాది మంది యువత పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్తున్నారని, మూడు దశాబ్దాల్లో కనీసం కొద్దిమందికైనా స్థిర ఉద్యోగాలు కల్పించలేకపోయారని ఆరోపించారు.చంద్రబాబు నాయుడిని రాజకీయంగా ఎదగడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని, 29 ఏళ్లకే ఎమ్మెల్యేగా, 30 ఏళ్లకే మంత్రిగా, 44 ఏళ్లకే ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించిందని తెలిపారు.1995లో జరిగిన రాజకీయ పరిణామాల సమయంలో అప్పటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు సహకారంతోనే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవిని చేపట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వల్ల ఎదిగిన తర్వాత బీజేపీతో కలిసి పనిచేస్తూ కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తగిన నిధులు సాధించడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఆంధ్రుల ఆత్మగౌరవం పేరుతో రాజకీయాలు చేస్తూ, కేంద్ర నాయకత్వానికి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏపీఎస్ఆర్టీసీకి చెందిన వేల కోట్ల విలువైన ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తోందని ఆయన అన్నారు.తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటైందని పేర్కొంటూ, కుప్పంలో భారీ వ్యయంతో విమానాశ్రయం నిర్మాణం అవసరమా..? అనే ప్రశ్నను లేవనెత్తారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. ఇక రాష్ట్ర బడ్జెట్‌లో ఓబీసీలు, ఎస్సీలు, ఎస్టీలకు తగిన నిధులు కేటాయించలేదని విమర్శిస్తూ, ఫుల్ మెస్ చార్జీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కనీసం సప్లిమెంటరీ బడ్జెట్‌లోనైనా సంబంధిత కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కుట్ర ..

**– తల్లికి వందనంపై విధించే కోతలతో అర్హులకు తీరని అన్యాయం**
**– రాష్ట్ర వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి**

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:**
"కూటమి ప్రభుత్వం గత మూడు రోజుల క్రితం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో నిరుపేదలకు అమలు చేయాల్సిన నాలుగు సంక్షేమ పథకాలకు ఒక్క రూపాయి కేటాయించక పోవడమే కాకుండా ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రకు తెరలేపారు.. అందులో భాగంగానే బడ్జెట్లో విద్యారంగానికి అవసరమైన మేరకు నిధులు కేటాయింపు జరగలేదు.. నారాయణ, చైతన్య విద్యాసంస్థలను బాగు పరచే ప్రయత్నంలో భాగంగానే విద్యారంగానికి నిధులు కేటాయించకుండా చేశారు.. ఇది నిజం" అంటూ రాష్ట్ర వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్రెడ్డి ఘాటుగా ఆరోపించారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలోని చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విద్యార్థి సంఘం నేతలతో కలిసి మీడియా



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తీరని అన్యాయం జరిగిందని, పేద విద్యార్థుల ఫీజు రీయంబర్స్ మెంట్ పథకంలో రూ.8900 కోట్లు బకాయిలు వుండగా కేవలం 1200కోట్లు ఇస్తున్నట్టు చెప్పి కేవలం కాగితాలకు పరిమితం చేశారన్నారు. పేద విద్యార్థులకు మెరుగైన విద్యను ఇవ్వడానికి అవసరమైన నిధులను బడ్జెట్లో పెట్టుకోలేక విద్యాశాఖామంత్రి నారా లోకేష్ విఫలం చెందారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక విశ్వ విద్యాలయాల పాలక మండళ్ల సమావేశాలు ఒక్కసారి కూడా జరుపకుండా ఒకవేళ జరిగినా నాలుగు గోడల మధ్యన జరిపించి చేతులు దులుపుకున్నారన్నారు. యూనివర్సిటీల్లో విద్యా ప్రమాణాలను మంటగలిపి రాజకీయ వేదికలుగా మార్చేసుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు బడ్జెట్ లో 67 లక్షల మందికి సరిపడే నిధులు కేటాయించడయాచూస్తుంటే ఇంకా ఎంత మంది లబ్ది దారుల్ని తొలగిస్తారో తెలియడం లేదన్నారు. గత ప్రభుత్వంలో అప్పటి సీఎం జగన్మోహన్రెడ్డి నాడు -- నేడు పథకంతో 32 వేల పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తే ఈ ప్రభుత్వం ఆ పథకం నామరూపాలు లేకుండా చేస్తోందన్నారు. ఇలా చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను పేదలకు దూరం చేసే కుట్ర జరుగుతోందని, చైతన్య, నారాయణ విద్యాసంస్థలకు మేలు కలిగించేందుకే అలా చేశారని ఆరోపించారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘం నేతలు ఓబుల్రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, చంగల్ రెడ్డి, వినోద్ కుమార్, రఫీ, యశ్వంత్ కుమార్ రెడ్డి, హరిబాబు, శేషారెడ్డి, ప్రదీప్ కుమార్, మోహన్లు వున్నారు.

# మామిడి కవర్లను సద్వినియోగం చేసుకోవాలి : ఉద్యాన శాఖ అధికారి ఆసియా

**యర్రావారిపాలెం, మేజర్ న్యూస్:**
యర్రావారిపాలెం, చిన్నగొట్టిగల్లు మండలాలకు గాను 33 లక్షల మామిడి కవర్లు రైతులకు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉద్యాన శాఖ అధికారిణి ఆసియా తెలిపారు. మామిడి కాయలు పెద్ద నిమ్మకాయ సైజులో ఉన్నప్పుడు కవర్లు తొడగడం వలన పండు ఈగ, కాయ తొలుచు పురుగులను నివారించుకోవచ్చున్నారు. మామిడికాయలు ఎక్కువ కాలం చెట్లపై నిలువ ఉంచడంతో పాటు కాయ పరిమాణం, నాణ్యత పెరిగి మంచి రంగుతో ఉండడం వలన మార్కెట్లో అధిక ధర పలుకుతుందని తెలిపారు. ఒక్కొక్క కవర్ ధర రెండు రూపాయలు కాగ ప్రభుత్వం 50 శాతం రాయితీ తో ఒక రూపాయి కే రైతులకు అందించడం జరుగుతుందన్నారు. ఒక హెక్టార్ కు 15000 కవర్లను, గరిష్టంగా ఒక్కో రైతు కు 30 వేల కవర్లు అందించడం జరుగుతుందని తెలిపారు. మామిడి కవర్లు కావలసిన రైతులు తమ పరిధిలోని రైతు సేవ కేంద్రాల సిబ్బందిని లేదా ఉద్యాన అధికారిని సంప్రదించాలని తెలియజేశారు. మండలంలో కొన్ని మామిడి తోటలను పరిశీలించి పురుగు ఉధృతి ని బట్టి థయోఫెన్ ఫెజైన్, ఆసిఫేట్ 1.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి మాడు ఆంత్రాక్నోస్ తెగులు నివారణ కు



కాపర్ ఆక్సి క్లోరైడ్ 50 శాతం డబ్ల్యూపీ 3 గ్రాములు లేదా కార్బెండజిం 12 శాతం కలిపి మాన్కోజబ్ 63 శాతం డబ్ల్యూపీ 1.5 గ్రా లీటరు నీటికి కలుపుకొని పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. తేన ముంచు పురుగుకు బుప్రోఫెజిన్ 25 ఎస్ సీ 1.5 ఎం ఎల్ లీటరు నీటికి కలుపుకొని పిచికారీ చేసుకోవాలని తెలిపారు. మందుల పిచికారీ చేసిన ప్రతిసారి బంక మందును 0.5 ఎంఎల్ లీటరు నీటిని కలుపుకొని స్ప్రే చేయాలని సూచించారు. మామిడి సాగులో నాణ్యమైన దిగుబడి, అధిక లాభాల కోసం కవర్ల వాడకం ఎంతో అవసరం అని ఉద్యాన శాఖ అధికారి తెలిపారు. వాటి వలన ముఖ్య ఉపయోగాలు తెగుళ్ల నివారణ, నాణ్యమైన రంగు,మచ్చలేని పండ్లు, వర్షం, గాలి, పక్షులు నుండి రక్షణ కల్పించి పండ్ల పై ఎటువంటి గీతలు, మచ్చలు పడకుండా కాపాడుతాయన్నారు. రసాయనాల వాడకం తగ్గింపు, ఎగుమతికి అనుకూలంగా ఉంటుందని కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## వికృతమాల ప్రభుత్వ అసైన్మెంట్ భూములలో

# వెంచర్లపై విచారణ జరపండి

### - సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం వికృతమాల పంచాయతీ పరిధిలో జరుగుతున్న భూ అక్రమాలు ప్రజాస్వామ్య వ్యవస్థకే మచ్చతెచ్చేలా ఉన్నాయని. ఈ అక్రమాలపై విచారణ జరపాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య డిమాండు చేశారు. శ్రీకాళహస్తిలో మంగళవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చెరువు నుండి పంట పొలాలకు సాగునీరు వెళ్లే కాలువ మార్గాన్ని సైతం వదలకుండా పూడ్చి వేసి, డీకేటీ భూములను రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మార్చడం దారుణమైన భూ దోపిడీ. ఇది కేవలం భూ అక్రమం మాత్రమే కాదు, సామాన్య రైతుల సాగునీటి హక్కులపై జరుగుతున్న దాడి," అని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నంబర్ 125లో ఒక మిలిటరీ వ్యక్తికి ప్రభుత్వం 1 ఎకరం 73 సెంట్లు కేటాయించిన మాట వాస్తవమేనని. అయితే దానిని అడ్డం పెట్టుకుని మాయలు చేస్తున్నారన్నారు. ఈ సర్వే నంబర్‌ను 444 గా చూపిస్తూ అత్యంత అనుమానాస్పద రీతిలో అభ్యంతర పత్రం తెచ్చుకుని ఏకంగా 5 ఎకరాలు స్థలంలో వెంచర్ వేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉంది. ప్రభుత్వ రికార్డులను వక్రీకరించి ఇంతటి దుర్మార్గానికి ఒడిగట్టడం వెనుక అధికారులు హస్తం ఉందనే అనుమానాలు కలుగుతున్నాయి అని ఆయన విమర్శించారు. ఈ భూ దోపిడీపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని గురవయ్య డిమాండ్ చేశారు. వివాదాస్పద ప్రాంతంలో సమగ్ర భూ సర్వే నిర్వహించాలని. అసలైన సర్వే రికార్డులను బహిర్గతం చేసి ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని. అక్రమంగా పొందిన ఎన్‌ఓసీలను వెంటనే రద్దు చేయాలని. పూడ్చి వేసిన చెరువు కాలువలను పునరుద్ధరించి రైతులకు సాగునీరు అందేలా చూడాలన్నారు. ఈ అవినీతికి సహకరించిన ప్రతి ప్రభుత్వ అధికారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గురవయ్య డిమాండు చేశారు. ఈ అక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఈ నెలాఖరులోపు సీపీఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ స్వయంగా వికృతమాల ప్రాంతాన్ని సందర్శించనున్నారని గురవయ్య వెల్లడించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు తీసుకోకపోతే రైతులు, గ్రామ ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున బహిరంగ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల కార్యదర్శి వైయస్ మణి, ఏర్పేడు మండల కార్యదర్శి సర్దార్ శివకుమార్, పార్టీ నాయకులు జనార్ధన్, వినోద్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



**పలమనేరు మేజర్‌న్యూస్** మండల విద్యాశాఖాధికారి పి. లీలారాణి, జెడ్పీహెచ్ఎస్, పెంగరగుంట ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేశారు. అల్బెండాజోల్ మాత్రల ప్రాముఖ్యత పేగు పురుగుల నివారణలో వాటి పాత్ర ఆరోగ్య పరిరక్షణలో వాటి అవసరం గురించి విద్యార్థులకు వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత శుభ్రత పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎం.పి.పి.ఎస్, కోతిగుట్ట ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి అకాడెమిక్ ప్రమాణాలను పరిశీలించారు. ముఖ్యంగా జి-ఎఫ్ఎల్ఎన్ ( ఎఫ్ ఎల్ ఎన్ ) కార్యకలాపాల అమలు, విద్యార్థుల చదువు-వ్రాత నైపుణ్యాల అభివృద్ధి పై సూచనలు చేశారు. అలాగే ఎఫ్ఏ-3 ప్రశ్నాపత్రాల సవరణ విధానం, మార్కుల నమోదు ప్రక్రియ, మార్కులను ఆన్లైన్‌లో నమోదు చేసే విధానంపై ఉపాధ్యాయులకు మార్గదర్శకాలు అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బోధనలో నాణ్యతను మెరుగుపరచడం, విద్యార్థుల ప్రగతిని నిరంతరం పర్యవేక్షించడం పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్రమణ్యం, ఉపాధ్యాయుల సిబ్బంది,మండల హెల్త్ ఆఫీసర్ డా అనోకి, ఎం ఎల్ హెచ్ పి, అశ్విని,సి ఆర్ ఎం.టి గీతా,ఆశా వర్కర్ పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవము



**పలమనేరు మేజర్ న్యూస్** జాతీయ అన్నులు పురుగుల నివారణ దినోత్సవం సందర్భముగా పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని 1టు 19 సంవత్సరముల వారికి ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలో చదువు పిల్లలకు అంగన్వాడీలు నమోదు అయిన పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను యూపీఎస్సీ పాతపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేఖ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగినదన్నారు.ఈ మాత్రలను భోజనం తిన్న తర్వాత ఆశా కార్యకర్త ఆరోగ్య కార్యకర్త అంగన్వాడీ కార్యకర్త ద్వారా మింగించడం జరిగినదన్నారు.ఈ సందర్భంగా పలమనేరు జడ్పీ హైస్కూల్ బాలురు సందర్శించి పిల్లలకు ఆల్బెండజోళ్ళు మాత్రలను ఇవ్వడం జరిగినదన్నారు.పిల్లలు మిగిలిన తర్వాత ఒక గంట సేపు ఆరోగ్య సిబ్బంది అక్కడే ఉండి ఏదైనా సమస్యలు వచ్చినచో వారికి చికిత్స అందించడం జరుగుతుందన్నారు.ఇందులో భాగంగా పిల్లలకు భోజనమునకు ముందు మలవిసర్జన తరువాత తప్పక సబ్బుతో శుభ్రం చేసుకోవాలని కనీసము మన చేతులను 20 సెకండ్లు తప్పక సబ్బుతో శుభ్రం చేసుకోవాలని పిల్లలకు తెలియజేయడం జరిగినదన్నారు.అలాగే ఆరుబయట మలవిసర్జన చేయరాదని తప్పక చెప్పులను ధరించి నడవాలని గ్రౌండ్లలో ఆటలాడిన తర్వాత తప్పక కాళ్లు చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని వ్యక్తిగత శుభ్రత గురించి అలాగే హ్యాండ్ వాష్ గురించి తెలియజేయడం జరిగినదన్నారు. మంగళవారం తప్పిన పిల్లలకు మ్యాప్ అప్ డే రోజు మాత్రలను తీసుకోవాలని తెలియజేయడం జరిగినదన్నారు.ఈ కార్యక్రమంలో పలమనేరు సబ్ యూనిట్ అధికారి జయశంకర్ హెల్త్ సూపర్వైజర్ ఉషారాణి,ఆరోగ్య సిబ్బంది సుజాత,జగదీశ్వరి, ఆశ శోభ, భార్గవి, పద్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## నులి పురుగులను నులిమేద్దాం

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** పిల్లలకు ఆల్బెండ జోల్ మాత్రలు వేయడం ద్వారా పేగుల్లోని పురు గులను నిర్మూలించి, రక్తహీనత, పోషకాహార లోపాన్ని అరికట్టవచ్చని ప్రాథమిక వైద్య అధికారి ఎస్.సుజాత అన్నారు.జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్నీ ప్రభుత్వ అంగన్వాడీ పాఠశాలలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ గురించి ఆవశ్యకత పెంచి ఆల్బెండజోల్ మాత్రలు అందించారు.మండల వ్యాప్తంగా 2828 మంది విద్యార్ధులకు ఆల్బెండ జోల్ మాత్రులు వేయడం జరిగిందని అన్నారు 1- 19 ఏళ్లలోపు పిల్లలకు ఆల్బెండ జోల్ మాత్రలు వేయడం ద్వారా పేగుల్లోని పురు గులను నిర్మూలించి, రక్తహీనత, పోషకాహార లోపాన్ని అరికట్ట వచ్చని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కస్తూరయ్య,సి. హెచ్ ఓ శివారెడ్డి,మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ఏ ఫిషర్ జయంతి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** పద్మావతి మహిళా వర్సిటీలోని గుణంక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గుణంక శాస్త్రవేత్త సర్ ఆర్ఏ ఫిషర్ 136వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ విభాగాధిపతి డా.ఎం. శివపార్వతి పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ సర్ ఆర్ఏ.ఫిషర్ ఆధునిక గణాంక శాస్త్ర పితామహుడిగా గుర్తింపు పొందరన్నారు. ఆయన ప్రవేశ పెట్టిన విభిన్నత విశ్లేషణ, గరిష్ట సంజావతా అంచనా విధానం ప్రయోగ రూపకల్పన సూత్రాలు ఆధునిక పరిశోధకులకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. ఈ సందర్భంగా నేను గుణంక శాస్త్రాన్ని నా వృత్తి జీవితంగా ఎందుకు ఎంచుకున్నానో అనే అంశంపై విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించారు. పుల్లపట్ల కృష్ణమూర్తి, విశాలాక్షి జ్ఞాపకార్థం నగదు బహుమతులు అందజేశారు.

## జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచిన మదర్ తెరిసా జూనియర్ కళాశాల విద్యార్థులు

**పలమనేరు మేజర్ న్యూస్** గత జనవరిలో జరిగిన జేఈఈ మెయిన్స్ పరీక్షలలో పలమనేరులోని మదర్ తెరిసా జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం. రవీంద్రబాబు తెలిపారు. సాయి షణ్ము బి అనే విద్యార్థి94 పర్సంటేజ్ టౌన్ టాపర్గా నిలిచాడని విశాల్ అనే విద్యార్థి 90.7 పర్సంటేజ్ రెండవ స్థానంలో నిలిచాడని ఎం రవీంద్రబాబు తెలిపారు. 80 పర్సంటేజ్ కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు మొత్తం పదిమంది ఉన్నారని వీరందరూ జేఈఈ, మెయిన్స్ లో ఉత్తమ ఫలితాలు సాధించారని వారు తెలిపారు. ఈ పర్సంట్ లో సాధించిన విద్యార్థులకు 111టి, ఎన్ఐటి ల లో లభించే అవకాశాలు ఉన్నాయని డాక్టర్ ఎం. రవీంద్రబాబు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఎం రవీంద్రబాబు, ల తో పాటు చైర్మన్ ఎం ఆర్ సునీల్, డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్ రెడ్డి,అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.



